19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 30 జూలై 2025 పేజీలు : 8

## మహాదేవస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 29:** కోరుట్లలోని మహాదేవస్వామి ఆలయంలో నాగుల పంచమి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ఆలయాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలం దరూ ఆయురారోగ్యాలతో, శాంతి సమృద్ధులతో వర్ధిల్లాలని మహాదేవుని ఆశీస్సులు కోరుతున్నానన్నారు. ఈ పవిత్ర సందర్భంగా ఎమ్మెల్యే ఆలయ నిర్వాహకులను అభినందిస్తూ, ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.



## అమరుల సంస్మరణ వారాన్ని

# పోరాటోత్తేజంతో పాటించండి


**-పార్టీని, పీ.ఎల్.జీ.ఏ.ను, ఐక్యసంఘటనను, విప్లవోద్యమాన్ని కాపాడుకుందాం.**

**-విప్లవ ప్రతిఘాతక 'కగార్' యుద్ధాన్ని విఫలం చేసేందుకు విశాల ప్రజారాశులను వర్గపోరాటంలో, గెరిల్లాయుద్ధంలో సమీకరిద్దాం**

బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు బీజేపీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, దోపిడీ వర్గాల ఇతర పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా గత సంవత్సరంన్నర కాలంగా కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘాతక 'కగార్' యుద్ధం మధ్య ఈసారి మనం జూలై 28 అమరుల సంస్మరణ వారాన్ని జరుపుకుంటున్నాం. కగార్ దాడిలో మనపార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బసవరాజు (బీఆర్) సహా నలుగురు కేంద్రకమిటీ సభ్యులను, 15 మంది రాష్ట్రకమిటీ సభ్యులను, ఇతరులను కోల్పోయి తీవ్రమైన నష్టాలు కొనసాగుతున్న సమయంలో ఈ సంస్మరణ వారాన్ని జరుపుకుంటున్నాం. ప్రపంచ సోషలిస్టు విప్లవంలో భాగంగా మన దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేసి, అంతిమంగా ప్రపంచవ్యాప్తంగా సోషలిజాన్ని- కమ్యూనిజాన్ని స్థాపించే లక్ష్యంతో సామ్రాజ్యవాదంతో, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, భూస్వామ్య వర్గాలతో పోరాడుతూ నేలకొరిగిన కామ్రేడ్స్ స్మృతిలో (యాదిలో) జరుపుకునే జూలై 28 అమరుల సంస్మరణ వారం సందర్భంగా వారి ఆశయాల సాధనకు పునరంకితమయ్యే విప్లవ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాం.

-చురకలు ప్రత్యేక ప్రతినిధి:

-మిగతా 9,10,11,12 పేజీల్లో

















## క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి

**-విద్యార్థులతో పాఠ్యాంశాలు చదివించాలి**

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**అల్మాస్పూర్ కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 28 :** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్యార్థినులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.అల్మాస్పూర్ లో నిర్వహిస్తున్న ఎల్లారెడ్డిపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ) లో ఆకస్మికంగా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట గది, స్టోర్ రూమ్ లో నిలువ ఉంచిన ఆహార పదార్థాల సామాగ్రి, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో విద్యార్థునులకు ఆర్బిఎస్కే టీం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాధారణ వైద్య పరీక్షల శిబిరాన్ని పరిశీలించారు. క్రమం తప్పకుండా విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేస్తున్నామని, బాలికల ఎత్తు బరువు ఏవైనా అనారోగ్య సమస్యలు ఉన్నాయా తెలుసుకొని దాని ప్రకారం వారికి అవసరమైన మందులు వైద్య సహాయం అందిస్తున్నామని డాక్టర్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అన్ అకాడమీ తరగతుల పై ఆరా.. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని 8, 9 ,10 తరగతుల విద్యార్థులను పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. పలువురు విద్యార్థులతో పాఠ్యాంశాలు చదివించారు. ఈ విద్యాలయంలో అన్ అకాడమీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆన్లైన్ శిక్షణ తరగతులు వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వివరాలు, ఆర్వో ప్లాంట్ పని తీరు పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి





**చురకలు విలేకరి, బీర్పూర్, జులై 29:** రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలనీ, ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం బీర్పూర్ మండలంలో కలెక్టర్ సత్యప్రసాద్ పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని అధికారులు పరిశీలించాలని,భోజన తయారీలో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అనంతరం బీర్పూర్ మండల కేంద్రంలో పలువురు లబ్దిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్లను నిర్మించుకోవాలని, లబ్దిదారులు వెంటనే పనులు ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, నిర్ణీత గడువులోగా నాణ్యతతో నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. జిల్లా విద్యాధికారి రాము, జిల్లా ఉప వైద్యారోగ్య అధికారి డా. శ్రీనివాస్. డిపివో మదన్, హౌసింగ్ డిఈ భాస్కర్, తహసీల్దార్ సుజాత, ఎంపిడివో, అధికారులు పాల్గొన్నారు.

## వన మహోత్సవం లక్ష్యం పూర్తి చేయాలి

**- అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 29:** జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమం నిర్దిష్ట లక్ష్యాన్ని పూర్తిచేయాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శాఖల వారీగా వన మహోత్సవం లక్ష్యాన్ని, నాటిన మొక్కల సంఖ్యను సమీక్షించారు. ప్రతి శాఖకు ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయాలని, నాటిన మొక్కలకు జియో టాకింగ్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నర్సరీలో మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.అన్ని ప్రభుత్వ గురుకుల సంక్షేమ పాఠశాలలు, కళాశాలల్లో కామన్ డైట్ మెనూ అమలు చేసేందుకు కావలసిన వివిధ సరుకులకు సంబంధించి ఈ ఏడాది టెండర్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. సరుకుల పరిమాణాన్ని వివిధ సంక్షేమ శాఖల అధికారులు జిల్లా స్థాయి కొనుగోలు కమిటీకి సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలోని భవిత, కేజీబీవీలలో భవనాల మరమ్మతులు, మౌలిక సదుపాయాల పనులను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే గ్రౌండింగ్ అయిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, డి ఆర్ డి ఓ అనిల్ ప్రకాష్, ఎస్సీ సంక్షేమ శాఖ డిడి నాగలేశ్వర్, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి పాలిత రాష్ట్రాల్లో ముస్లింలకు రిజర్వేషన్లు అమలు చేయడం లేదా

**-తెలంగాణలో బీసీ రిజర్వేషన్లను ముస్లింల బూచితో అడ్డుకుంటున్న బిజెపి**

**-ముస్లింలను ముందటేసుకోపోతే బండి సంజయ్‌కి పూట గడవదు**

**-బిజెపిపై మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 29:** దేశంలోని బిజెపి పాలిత రాష్ట్రాల్లో వెనుకబడిన పేద ముస్లింలకు రిజర్వేషన్లను అమలు చేస్తూ తెలంగాణలో మాత్రం బీసీ రిజర్వేషన్లను ముస్లింల బూచి చూపెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ బీసీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి బిజెపి పై ఫైర్ అయ్యారు. జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, సూడ చేర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ పాలనలో ఉన్న గుజరాత్ , మహారాష్ట్ర లో ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రానికి ఎందుకు ఈ వివక్ష ఎందుకని ప్రశ్నించారు.రాజ్యాంగంలో దళితులు, గిరిజనలకు జనాభా ప్రాతిపదిక నా నిర్దేశినట్లుగా బలహీన వర్గాల ప్రజలకు రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యాంగం లో స్పష్టంగా పేర్కొన్నారు.ఇంపీరియల్ డాటా ద్వార రిజర్వేషన్ పొందే వారినీ గుర్తించాలని,సామాజిక వెనకబాటు తనం గురి అవుతున్న వర్గాలను వారీ జనాభాకు అనుగుణగం డెడికేటెడ్ కమిషన్ ద్వారా నిర్ధారించాలని కోర్టు నిర్దేశించింది.సామాజిక వేనకబాటుకు గురి అవుతున్న వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడం కాంగ్రెస్ పార్టీ విధానం.సాంకేతిక సమస్యలు ఎదురుకాకుండా డెడికేటెడ్ కమిషన్ సామాజిక వెనకబాటు గురి అవుతున్న వారు 56 శాతం గా పేర్కొనగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు శాసన సభ, శాసన మండలి లో ఆమోదం తెలిపి,గవర్నర్ పరిశీలించి నివేదిక రాష్ట్రపతికి పంపారు.మూడు నెలలు అవుతున్న రాష్ట్రపతి ఎటువంటి నిర్ణయం ప్రకటించలేదు.ఏ బిల్లు అయిన రాష్ట్రపతి మూడు మాసాల్లో నిర్ణయం తీసుకోకుంటే అమలు చేసినట్లే అని సుప్రీమ్ కోర్టు తీర్పు ఇచ్చింది.రిజర్వేషన్లు షెడ్యూల్ లో 9లో చేర్చబడితే చట్టబద్దత వస్తుంది. రాష్ట్ర శాసన సభ, శాసన మండలి లో బీజేపీ మద్దతు తెలిపి,9 వ షెడ్యూల్ లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపడం లేదు.

# గురుకులాలను తనిఖీ చేసిన కలెక్టర్ పమేలా సత్పతి

**-విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 29 :** గంగాధరలోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను, మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. బీసీ బాలుర వసతి గృహంలో తరగతి గదులను, స్టోర్ రూమును, మంటగదిని పరిశీలించారు. విద్యార్థులు కూర్చుండేందుకు సరఫరా చేసిన గ్రీన్ మ్యాట్లను ఉపయోగించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగం నుండి సరఫరా ఆయన ప్రతి వస్తువును విద్యార్థుల కోసం వినియోగించాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విశ్రాంతి తీసుకుంటు న్న పలువురు విద్యార్థులతో మాట్లాడారు. జ్వరం, విరేచనాలు వంటి అనారోగ్యం వస్తే అప్రమత్తంగా ఉండాలని హాస్టల్స్ సిబ్బందికి సూచించారు. నిర్దిష్ట సమయం ప్రకారం వైద్యాధికారితో ప్రతి విద్యార్థికి వైద్య పరీక్షలు చేయించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మెడికల్ రిజిస్టర్ను తనిఖీ చేసి విద్యార్థులకు ఇచ్చిన మందులను పరిశీలించారు. విద్యార్థులకు ఓఆర్ఎస్ ద్రావణం అందజేయాలని అన్నారు. మైనారిటీ గురుకుల పాఠశా లను సందర్శించిన కలెక్టర్ ఇక్కడ వంటగది సరుకుల గదిని తనిఖీ చేశారు. రిజిస్టర్లు పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు ఇవ్వాలని ఆదేశించారు. తరగతి గదులు పరిశీలించిన కలెక్టర్ ఆరవ తరగతి విద్యార్థులను ఇంగ్లీష్ కు సంబంధించిన ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. కలెక్టర్ వెంట బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్ ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విసుగు వచ్చింది

**-యూరియ అందిచటం లో రెండు పార్టీలు కలిసి రైతులను మోసం చేస్తున్నాయి**

**-కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (29) :** కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు విసుగు వచ్చిదని,బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వలు రైతులకు యురియ అందిచటం లో రెండు పార్టీలు కలిసి రైతులను మోసం చేస్తున్నారని జగిత్యాల జిల్లా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం ఇబ్రహింపట్నం మండలం కేంద్రం లో ఎర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు తెలంగాణ తోలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆడబిడ్డకు పెళ్లయితే తల్లిదండ్రులకు కష్టం కాకుండా ప్రారంభించినటువంటి కల్యాణ లక్ష్మి పథకాన్ని ప్రారంభించి ఇప్పటికీ అదే లక్ష రూపాయలు అందజేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇస్తానన్న తులం బంగారం ఇవ్వట్లేదని పేర్కొన్నరు. గ్రామాలకు వెళ్ళినప్పుడు రైతులు వచ్చి 10 సంవత్సరలలో రాని కష్టం ఈ 20 నెలలో వచ్చిందని ఆఖరికి యూరియా కూడా సరిగ్గా కాంగ్రెస్ ప్రభుత్వం అందజేయ లేకపోతున్నారన్నారు.పాసుబుక్ కు ఒక బస్తా యూరియా ఇస్తున్నారని యూరియా కొనాలంటే ముందు జింక్ కొనాలని కండిషన్ లు పెడుతున్నారని, సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదుకోకుండా వీళ్ళని కష్టపేడుతున్నారని గడిచిన పది సంవత్సర కాలంలో కేసీఆర్ గారి ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు కూడా యూరియా కోసం క్యూ లైన్ లో వేచి ఉండలేదన్నారు. ఒక యూరియా బస్తా కోసం పొద్దున నుండి సాయంత్రం వరకు వేచి చూస్తే అక్కడ పొలంలో ఎవరు పని చేయాలని ఇక్కడ సమయం వృధా చేసుకోని అక్కడ డబ్బులు చెల్లించి పొలంలో వేరే వాళ్లతో పని చేయించాల్సిన కాలం వచ్చిందన్నారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు యూరియా ఇస్తున్నామని ఇక్కడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీ ప్రభుత్వం ఇవ్వట్లేదని ఒకరి మీద ఒకరు కాలం గడుపుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ,రైతులపట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కొంచెం కూడా ధ్యాస లేదని రెండు పార్టీలు కలిసి రైతులను మోసం చేస్తున్నారని,బిఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్న పది సంవత్సరాలలోఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని కరెంటు మోటర్ ట్రాన్స్ఫర్మర్లు కాలిపోతున్న అడిగే నాథుడు లేరన్నారు. కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై 100% శాతం ప్రజలు తిరగబడతారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మూడు నెలల ముందే రైతులకు కావాల్సినటువంటి యూరియా అందుబాటులో ఉంచేవారని, కాంగ్రెస్ పరిపాలన కాలంలో ఉన్నటువంటి నాలుగు లక్షల స్క్వేర్ ఫీట్ గోడౌన్స్ ని కెసిఆర్ గడిచిన పదేళ్ల కాలంలో 24 లక్షల స్క్వేర్ ఫీట్ల గోడౌన్స్ గా చేశారని, అది రైతుల పట్ల కేసీఆర్ కి ఉన్న బాధ్యతా అని నీళ్లు, కరెంట్, **మొదటి పేజీ తరువాయి...** ఎరువులు రైతుబంధు లాంటి పథకాలు ప్రారంభించి పెడితే వీళ్ళకు సరిగ్గా నడపడం కూడా చేతకావట్లేదని దుయ్యబట్టారు.వచ్చే సాగు కోసమైనా యూరియా ఇతర వ్యవసాయ అవసరాలకు సంబంధించినటువంటి వాటిని అందుబాటులో ఉంచుకోవాల న్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామి లో ఇస్తానన్నా 4 వేల పెన్షన్ ఇవ్వట్లేదని, తులం బంగారం ఎక్కడని మహిళలు ప్రశ్నిస్తున్నారని దానికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే ప్రశ్నించారు.మండల అధ్యక్షులు ఏల్లాల దశరథ్ రెడ్డి , కంఠం రమేష్ , నోముల లక్ష్మారెడ్డి , ఏలేటి చిన్నారెడ్డి , జెడి సుమన్ , నేమూరి సత్యనారాయణ ,బద్దం గోఫి,గోఫిడి లక్ష్మతిరెడ్డి,మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, ఉపసర్పంచులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్‌లో అర్ధ వార్షిక నేర సమీక్ష

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 29:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని అస్త్ర హాలులో మంగళ వారం కమిషనరేట్ స్థాయి అర్ధ వార్షిక నేర సమీక్ష సమావేశాన్ని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక సూచనలు చేశారు.ఎన్నికల సన్నద్ధత, గ్రామ పోలీసింగ్ బలోపేతం: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటినుండే తగిన కార్యాచరణ ప్రారంభించాలని సీపీ గౌష్ ఆలం ఆదేశించారు. ముఖ్యంగా సున్నితమైన గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టి పెట్టాలని, అవసరమైతే అదనపు బలగాలను సమకూర్చుతామని తెలిపారు. పోలీసులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని సూచించారు.గ్రామ పోలీస్ అధికారుల వ్యవస్థను బలోపేతం చేయాలని సీపీ ఆదేశించారు. డివిజన్‌ను సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కి ఏఎస్సై లేదా హెడ్ కానిస్టేబుల్‌లను ఇన్‌ఛార్జ్ అధికారులుగా నియమించాలని సూచించారు. సెక్టార్లను తిరిగి ఉప-సెక్టార్లుగా (ఒకే మార్గంలో ఉండే రెండు మూడు గ్రామాలను కలిపి) విభజించి, వాటికి పోలీస్ కానిస్టేబుళ్లను కేటాయించాలని తెలిపారు. దీని ద్వారా క్షేత్ర స్థాయిలో సమస్యలను తెలుసుకోవడంతోపాటు ప్రజలకు మెరుగైన సేవలందించగలమని పేర్కొన్నారు.

**నేరాల నియంత్రణ, నిఘా:** అన్ని రకాల నేరాల హెచ్చుతగ్గులపై సమీక్షించిన సీపీ, గత సంవత్సరంతో పోలిస్తే ఏ నేరాలు పెరిగాయో వాటి కారణాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులపైనా సమీక్షించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారాన్ని సేకరించి నమోదు చేసుకోవాలని సూచించారు. రోజురోజుకీ పెరుగుతున్న సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజల్లో అవగాహన పెంచాలని సీపీ తెలిపారు. పెండింగ్ వారెంట్‌లను వెంటనే అమలు చేయాలని ఆదేశించారు.

# లబ్ధిదారుల చెంతకే సంక్షమ పథకాలు

**-గ్రామలకు వైళ్ళి కల్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (29) :** లబ్ధిదారుల చెంతకే సంక్షమ పథకాలు తిసుకోని వైళ్ళి వారికి అందచేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని అమ్మక్కపేట, డబ్బా,వర్షకొండ, కోమటి కొండాపూర్, ఎర్దండి,ములరాంపూర్,బర్తిపూర్, వేములకుర్తి, యమపూర్,తిమ్మాపూర్, గోధుర్,ఇబ్రహీంపట్నం గ్రామలలో లబ్ధిదారులను కలిసి కల్యాణ లక్ష్మీ చెక్కులను స్ధానిక నాయకుల తో కలిసి పంపిణీచేశారు. 42 కళ్యాణ లక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందిచేందుకు తన పుర్తి సహకారం ఉంటుదన్నారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఎలాల దశరథ్ రెడ్డి,నాయకులు నేమురి సత్యనారాయణ,కంఠం రమేష్,సున్నం సత్యం, జెడి సుమన్,పోతరాజు శివరాజం,గన్న భరత్ రెడ్డి, అసతి పెద్ద రాజం,సున్నం రమేష్,గుంటి దేవయ్య,సంఘం సాగర్, దోంతుల తుక్కరాం, దోమకొండ చిన్నరాజం,గోఫిడీ లక్ష్పతిరెడ్డి,నేమురి నరేష్,మాలేపు లక్ష్మణ్,పుప్పాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు

**-పుట్టలో పాలు పోసి భక్తిని చాటుకున్న సుహాసినిలు**

**చురకలు విలేకరి జగిత్యాల జులై (29) :** జగిత్యాల జిల్లాలోని ఆలయాలు,పుట్టలవద్ద బారులు తీరిన మహిళలు పాలుపోసి మొక్కులు చెల్లించి నాగపంచమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చలి చీమ నుండి చతుర్ముఖ బ్రహ్మ వరకు, రాయి-రప్ప, చెట్టు-చేమ, వాగు-వంక, నీరు-నిప్పు ఇలా అన్నింటా దైవత్వాన్ని దర్శించే దివ్య సంస్కృతి మనదని పెద్దలు చెబుతుంటారు. అందులో భాగంగానే శ్రావణ మాసంలో ఐదవరోజు జరుపుకునే రోజు సనాతన సాంప్రదాయం ప్రకారం పాము కూడా పరమాత్మ స్వరూపమే అని నాగుల పంచమికి విశిష్టత ఉన్నది. అందులో భాగంగానే ఉదయతపూర్వమే లేచి ఇంటిని అలంకరించి మహిళలు తలంటూ స్నానాలు ఆచరించి, ఇంట్లో పూజాది కార్యక్రమాలు పూర్తిచేసుకుని మహిళలంతా కలిసి పుట్టల వద్దకు చేరుకొని నాగ పంచమిన మహిళలు పుట్టల్లో పాలుపోసి మా కుటుంబాలను చల్లగా చూడాలని పామును దేవతగా కొలుస్తూ వేడుకలను తెలుగురాష్ట్రల్లో ఘనంగా జరుపుకున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తాతమ్మ గుడి సమీపంలో, కాలేజీ, పోచమ్మ గుడి, గాజుల పోచమ్మ గుడి, మార్కండేయ దేవాలయం, ధర్మశాల ఆవరణలో, పుట్ట వద్ద మహిళలు పెద్ద ఎత్తున చేరుకొని పుట్టలో పాలు పోసి పుట్ట వద్ద పేలాలు, బెల్లం,పుట్నాలు సమర్పించి కొబ్బరి కాయలు కొట్టి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. చిన్న పుట్ట కనిపించిన మహిళలు అక్కడికి చేరుకొని పసుపు, కుంకుమ,బుక,గులాలు చల్లి, అగర్భ త్తిలు ముట్టించి పాలను పోసి ఎలాంటి సర్ప దోషం లేకుండా చల్లంగా చూడ మని నాగుపాముకు పూజలు చేశారు. సుబ్రహ్మన్యేశ్వర స్వామి ఆలయంలో జోడు పాముల విగ్రహానికి, రాయికల్ మండలం కొత్తపేట నాగాలయం, బుగ్గారం మండలం గోపులాపూర్‌లో, పొలాస లలితామాత ఆలయం సమీపం లో,గొల్లపల్లి, పెగడపల్లి,కొడిమ్యాల, ధర్మపురి,కోరుట్ల,మెట్పల్లి,మల్యాల,



సారంగాపూర్,బీరుపూర్ తదితర మండలాల్లో మహిళలు నాగుల పంచమి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు .నాగులా పంచమి సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. భక్తులు ఆలయాల్లో గోత్రనామాధులతో అర్చన చేయించు కుని భక్తితో పూజలు చేశారు. కార్యక్రమాల్లో శ్రీ లలితామాత ఆలయ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప, ఉటూరి కళ్యాణి,పెద్ది అశ్విని, ఎన్నం మంజుల,రాజ్యలక్ష్మి, చెట్ల జానకి, క్యారంగుల అరుణ,జిలపెల్లి శారద, మాదేశి శిరీష,పద్మారెడ్డి,పెండెం రజిత, జ్యోతి, వెంకటవ్వ,చింత రోజా, రోహిత, మాధురి,వనిత,స్వప్న,గాండ్ల మధురిమా,



మచ్చ కవిత, బోరగళ్ల లావణ్య, దాసరి స్వాతి,భాగ్య,దీప,శైలజ, జల,లతాగుప్తా, లావణ్య,నాగజ్యోతి,గోపిరాణి, సాత్విక, విజయ, అరుణారెడ్డి, సామళ్ళ కవిత, మనీషా, మాధవి, శోభా,వనజ, అర్చన,తదితరులు పాలుపోసి భక్తితో మొక్కులు చెల్లించుకున్నారు.

# పెన్షన్ సమస్యల పరిష్కారంకు సంఘటితంగా ఉద్యమిస్తాం

**-టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**




**చురకలు విలేకరి జగిత్యాల జులై (29) :** పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సంఘటితముగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టీ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా సంఘ కార్యాలయంలో " పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కార్యాచరణ అనే విషయంలో తమ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మెమోరాండం నుసమర్పించామన్నారు. ఈ సందర్భంగా టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి పెన్షనర్స్ డైరెక్టరేట్ ను ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమంలోపాల్గొన్న పెన్షనర్లకు ఉద్యోగుల కు ఇచ్చినట్లుగా ప్రోత్సాహక ఇంక్రిమెంట్ ప్రకటించాలన్నారు. ఏప్రిల్ 2024 తర్వాత రిటైర్మెంట్ అయినవారికీ పెన్షనరీ ప్రయోజనాలు సత్వరం చెల్లించాలన్నారు. పెండింగ్ డి.ఏ.లు ఇవ్వాలని,మెరుగైన పీ అర్ ప్రకటించాలని,రూ. 398 వేతనం తో నియమించబడ్డ స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, నగదు రహిత వైద్య చికిత్స కోసం ఈ.హెచ్.ఎస్.ను వెంటనే అమలు చేయాలి. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ని కోరామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం , అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు,కొయ్యడ సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, రాయికల్ అధ్యక్షుడు వేణుగోపాల్ రావు,జిల్లా, మండల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ కూల్చివేతపై విచారణ



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి జూలై 29 :** ఇబ్రహీంపట్నం మండలంలోని గోధురు గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ తాటికొండ రవి అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా డ్రైనేజీ కూల్చి వేశాడు. దీనిపై అదే గ్రామానికి చెందిన సంజీవ్ ఇన్చార్జ్ ఎంపీడీవో రామకృష్ణ కు ఫిర్యాదు చేయగా ఆయన ఆదేశాల మేరకు ఎంపీ ఓ రామకృష్ణ మంగళవారం గ్రామంలో విచారణ చేపట్టాడు. తాటికొండ రవి తన నూతన గృహ నిర్మాణం కోసం అడ్డుగా ఉన్న గ్రామపంచాయతీ నిధులతో నిర్మించిన డ్రైనేజీని ఎలాంటి అనుమతులు లేకుండా కూల్చివేసినట్లు తేలడంతో,యధా విధంగా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేసారు. ఎంపీ ఓ రామకృష్ణ వెంట గోదురు గ్రామ కార్యదర్శి మహమ్మద్ అర్షద్ కారోబార్ దాసరి దేవేందర్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేని సన్మాణించిన నాయకులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (29) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో మంగళవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పర్యటన చేయగా బిఆర్ ఎస్ నాయకులు శాలువతో సన్మాణించారు. ఈకార్యక్రమంలో నాయకులు పోతరాజు శివరాజం, సున్నం సత్యం,నేమురి సత్యనారాయణ, అసతి పెద్ద రాజం,సున్నం రమేష్, మాలేపు లక్ష్మణ్, దాసరి రంజిత్,అల్లెపు చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహింపట్నం

## రహదారి అభివృద్ధి కీ కృషి చేస్తా

**-కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (29) :** ఇబ్రహింపట్నం రహదారి అభివృద్ధి కీ కృషి చేస్తానని జగిత్యాల జిల్లా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం లో ఎమ్మెల్యే పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు పంపిణీ కి విచేయగా ఇబ్రహింపట్నం రహదారి ని పరిశీలించారు. ఈసందర్భంగా రహదారి పైన నిరు నిలిచి పుర్తిగా ద్వంసం అవుతుదని,ఇండియన్ గ్యాస్ ఎజెన్సి ప్రాతం లో డ్రెనేజీ వంతన పుర్తిగ ద్వంసం కావటం పట్ల నిరు రాకపోకలు లేక రహదారి ఇక్కట్లను ఆర్ అండ్ బి,పంచాయతీ రాజ్ అదికారులతో మాట్లాడారు. రహదారి అభివృద్ధి కోసం ఉన్నత అదికారుల దృష్టి కీ తిసుకోని వైళ్ళి మరమ్మతులు చేయిస్తానన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎఇ లక్ష్మికాంత్,పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ,విండో చైర్మన్ బద్దం గోఫి, నాయకులు నోముల లక్ష్మరెడ్డి, నేమురి సత్యనారాయణ, జెడి సుమన్, ఎలేటి చిన్నరెడ్డి,ఎలాల దశరథ్ రెడ్డి,కంఠం రమేష్,గుంటి దెవయ్య, పుప్పాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా నాగ పంచమి వేడుకలు

**రామ కిష్టయ్య సంగన భట్ల**

ధర్మపురి క్షేత్రంలో శ్రావణ శుద్ధ పంచమి (నాగుల పంచమి) పర్వ దినాన్ని పురస్కరించు కుని వేడుకలను మంగళ వారం ఘనంగా నిర్వహించారు . క్షేత్ర పరంపరానుగత ఆచరణలో భాగంగా వివిధ ప్రదేశాలలో నాగ దేవతలను,ఇష్ట కామ్య సాఫల్యానికై పూజించారు.శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన అనుబంధమైన శ్రీరామ లింగేశ్వర ఆలయంలో దేవస్థానం వేద పండితులు పాలెపు ప్రవీణ్ శర్మ, దేవళ్ల విశ్వనాథ శర్మల ఆచార్యత్వంలో, ప్రతిష్ఠిత నాగదేవతకు,ఆవుపాలతో అభిషేకించి,సర్పసూక్త యుక్త నాగ దేవతా శోడషోపచార పూజలు అభిషేక, హారతి,మంత్ర పుష్పాలు సాంప్రదాయక




కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలోని నంది విగ్రహ కూడలి వద్ద ప్రతిష్ఠిత మైన, 1979లో ధర్మపురి దానకర్ణులు కొరిడె సదాశివ శర్మ దంపతులచే పునరుద్ధరింప బడిన నంది విగ్రహ సమీపస్థ నాగమయ్య కు కొరిడే రఘునాథ్ గురూజీ, చంద్రశేఖర్ శర్మ వేదవిదులు ప్రత్యేక పూజాదులను నిర్వహించారు. వివిధ వాడలలోగల శివ పంచాయతనాలలో, నిరాహార యుక్తంగా, సాంప్రదాయ పద్ధతిలో నిర్మల మనస్కులైన, నూతన వస్త్ర ధారిణులైన ముత్తయిదువలు అకాల మృత్యు నివారణార్థం, సంతానార్థం మరియు సంతాన క్షేమార్థం భక్తి శ్రద్ధలతో పూజలు జరిపి, ప్రత్యేక ప్రార్థనలు గావించి, చలిమిడి, వడ పప్పు, నువ్వుల పిండి, పండ్లు, పాలు ఆది నైవేద్యాలను సమర్పించు కున్నారు.క్షేత్ర శివారులలోగల అక్కపెల్లి రాజేశ్వర ఆలయ సమీప పుట్టలలో పాలు పోసి, నాగదేవతలకు కైమోడ్పు లిడి ప్రార్థనలు చేశారు. అలాగే క్షేత్ర సమీపస్థ శ్రీ అక్కపెల్లి రాజేశ్వరాల యంలో నాగుల పంచమి వేడుకలలో భాగంగా, దేవస్థానం ఆధ్వర్యంలో అర్చకులు బూస ప్రవీణ్ కుమార్ లు ప్రత్యేక పూజలు గావించారు. మహిళలు వాహనాలలో, కాలినడకన వెళ్లి పుట్టలో పాలు పోసుకుని, నాగదేవతకు ప్రార్థనలు జరిపారు.

# యూరియా కేటాయింపుల్లో దాగుడుమూతలు తగదు

**-మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్రోళ్ల నర్సు హనుమండ్ల యాదవ్**

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూలై 29 :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ రాష్ట్రానికి సరిపడా యూరి యాను సకాలంలో అందించి రైతులను ఆదుకోవాలని పట్టణ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి ఎర్రోళ్ల నర్సు హనుమన్లయాదవ్ కేంద్ర ప్రభుత్వానికి



విజ్ఞప్తి చేశారు.టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరం చంద్ ఆదేశాల మేరకు మంగళవారం పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హను మాన్లు యాదవ్,నర్సక్కలు మెట్పల్లి లోని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. ఎరువుల కేటాయింపుల్లో తెలంగాణపై కేంద్రం వివక్ష చూపిస్తోందని ఆరోపిం చారు. జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో రాష్ట్రానికి అందాల్సిన యూరియా కోటాలో కోత విధించి కేంద్ర ప్రభుత్వం ఎరువుల కొరత సృష్టిస్తుందని ధ్వజ మెత్తారు.రాజకీయ లబ్ధి కోసం రైతాంగాన్ని ఆగం చేయొద్దని కోరారు. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు సైతం యూరియా పై నెలకొన్న పరిస్థితి, రైతుల ఇబ్బందులను ఇదివరకే కేంద్ర మంత్రులకు వివరించారని గుర్తు చేశారు.రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా రాష్ట్రానికి కావాల్సినంత యూరియాను వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

# జువ్వడి నర్సింగరావుకు మున్సిపల్ ఉద్యోగుల వినతి

**చురకలు ప్రతినిధి కోరుట్ల జూలై,29 :** 2024 టి జి పి ఎస్ సి ద్వారా నిర్వహించిన గ్రూప్-4 పరీక్షలో ఎంపికై మున్సిపల్ శాఖలో నియమించ బడ్డ వార్డ్ అధికారులము.రాష్ట్రవ్యాప్తం గా వివిధ మున్సిపాలిటీల్లో మాతో పాటు ఎంపికైన జూనియర్ అసిస్టెం ట్లకు పే స్కేల్ రూ.24, 280-రూ.72,850 ఉండగా, మాకు మాత్రం రూ 22,240-రూ.467,300 పే స్కేల్ వర్తింపజేయడం జరిగింది.ఇదే పరీక్ష, అదే అర్హత,అదే నియామక విధానం ద్వారా వచ్చినా,పే స్కేల్‌లో ఈ విధమైన వ్యత్యాసం వల్ల మేము అనేక ఆర్థిక



ఇబ్బందులు,ప్రతిష్టాపరమైన అవమానాలు ఎదుర్కొంటున్నాం. ప్రస్తుతం మున్సిపాలిటీల్లో వివిధ శాఖ ల్లో ముఖ్యమైన భాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రభుత్వ రెవెన్యూకు తోడ్పడుతున్నాం. మేమంతా డిగ్రీ అర్హతతో నియామకై రాష్ట్రవ్యాప్తంగా 1862 మంది వార్డ్ ఆఫీసర్లు విధులు నిర్వహి స్తున్నాం. సాధారణంగా డిగ్రీ అర్హత కలిగిన వారికి జూనియర్ అసిస్టెంట్ స్కేల్ అమలు చేస్తారు.పైగా,గతంలో రెవెన్యూశాఖలో విఆర్ఏ లుగా పనిచేసి వచ్చిన వారికీ జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ వర్తింపజేస్తు న్నారు.అటువంటి పరిస్థితుల్లో మాకు మాత్రమే తక్కువ స్కేల్ విధించటం అన్యాయంగా, ఉద్యోగ సమానత్వ సూత్రానికి విరుద్ధం గా ఉంది.పే స్కేల్‌ను జూనియర్ అసిస్టెంట్ స్కేల్‌కు సమానం చేయాలని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి, మా కుటుంబాల భవిష్యత్తుకు అండగా నిలవాలని కోరారు.

# ఉర్దూ మీడియం పాఠశాల అభివృద్ధికి నిధుల మంజూరు

**-నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన జువ్వాడి కృష్ణారావు**

**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై 29 :** కోరుట్ల పట్టణంలోని ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌డీఎఫ్ పథకం కింద రూ.49 లక్షలు నిధులను మంజూరు చేసింది.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మంగళవారం పాఠశాలని సందర్శించి, మంజూరైన పనులకు సంబంధించిన స్థలాన్ని స్వయంగా పరిశీలించారు. పాఠశాలలో మూడు అదనపు గదుల నిర్మాణానికి రూ.33 లక్షలు,మంచినీరు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.16 లక్షలు మంజూరైనట్టు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.



విద్యార్థుల అభ్యాసానికి అనుకూలమైన వాతావరణం అందించేందుకు పాఠశాలల అభివృద్ధి అత్యవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, సొగ్రబి చెన్న విశ్వనాథం, ఎంబేరి సత్యనారాయణ, ఏఆర్ అక్బర్, జిందం లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో ఉత్తర నక్షత్ర వేడుకలు

**-అయ్యప్ప స్వామికీ పంచామృత అభిషేకాలు**

**-ఆలయంలో ప్రదక్షిణలు చేసిన భక్తులు**



**చురకలు ప్రతినిధి, మెట్‌పల్లి,జూలై 29 :** పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం అయ్యప్పస్వామి జన్మనక్షత్రం ఉత్తర నక్షత్రం సందర్భంగా స్వామి వారి అలయంలో ఉదయం నుండి భక్తులు 18,51,108 వారినచ్చినట్లు ప్రదక్షిణ లు చేశారు.అనతరం అర్చకులు అశోక్ శర్మ,శుక్ల సాగర్ శర్మల అధ్వర్యంలో అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకం, అష్టోతర పుజలు నిర్వహించారు.అనతరం భక్తులకు తీర్ధ ప్రసాధ వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దోమ్మటీ ప్రవీణ్, ఉపాధ్యక్షులు అంకతి భరత్ కుమార్,కోశాధికారి బండారి మారుతి,కార్యదర్శి చిలమంతుల శివ,చిట్యాల నరేష్, నరేంధర్,గంగ శ్రీనివాస్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారం కేసులో నిందితునికి పదేళ్ల జైలుశిక్ష

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 29 :** మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితునికి పదేళ్ల జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి నారాయణ మంగళవారం తీర్పు వెలువరించారు. ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలో 2022 సెప్టెంబర్ 14వ నమోదైన మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడైన సంపంగి మహేష్ పై పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేశారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి నారాయణ నిందితుడైన సంపంగి మహేష్ కు 10ఏళ్ల కఠిన కారాగార జైలుశిక్ష, రూ.5వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పిపి మల్లేశం గౌడ్, ఇన్స్పెక్టర్ కోటేశ్వర్, ఎస్ఐ కిరణ్ కుమార్, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుళ్లు శ్రీధర్, రాజులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## సీఎంకు ఎస్కెఎన్ఆర్ డైమండ్ జూబ్లీ వేడుకల ఆహ్వానం

**-సీఎంను ఆహ్వానించిన ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే డా. సంజయ్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 29 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్కెఎన్ఆర్ ఆర్ట్స్ అండ్ డిగ్రీ కళాశాల డైమండ్ జూబ్లీ వేడుకకు హాజరుకావాలని కోరుతూ మంగళవారం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్లు సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడుతూ జగిత్యాల ఎస్కెఎన్ఆర్ ఆర్ట్స్ అండ్ డిగ్రీ కళాశాల ప్రారంభమై 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ సంస్థను యూనివర్సిటీగా లేదా స్కిల్ ఇండియా సెంటర్గా అభివృద్ధి చేయాలని కోరారు. కండ్లపల్లి మోడల్ స్కూల్, ఎస్కెఎన్ఆర్ ఆర్ట్స్ అండ్ డిగ్రీ కళాశాలకు హాస్టళ్లను ఏర్పాటు చేయాలని విన్నవించారు.

## కస్తూర్బా స్కూల్‌లో స్పాట్ అడ్మిషన్లు

**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 29 :** ధర్మపురి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కంప్యూటర్ సైన్స్ గ్రూప్ లో 15సీట్లు మరియు ఆరవ తరగతి 12 సీట్లు ఖాళీగా ఉండగా వీటికి స్పాట్ అడ్మిషన్స్ ఈనెల 30,31 వ తేదీలలో కెజిబివి తీసుకోనున్నట్లు స్పెషల్ ఆఫీసర్ వి.అరుణ తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

# ఈ పాస్ యంత్రాలలోని, దుకాణాల్లోని నిల్వ సరిగా ఉండాలి

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**-ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ షాపులు, పీఏసీఎస్ గోదాంలలో ఆకస్మిక తనిఖీ**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట, జూలై 29 :** జిల్లాలోని ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ షాపుల నిర్వాహకులు తమ ఈ పాస్ యంత్రాలలోని నిల్వ దుకాణాల్లో ఎరువులు, ఇతర సరుకు నిల్వ సరిగా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ గోదాం, గొల్లపల్లిలో శ్రీ సాయినాథ్,బొప్పాపూర్‌రోడ్‌లోని శ్రీ మహేశ్వర ఆగ్రో ఏజెన్సీ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ దుకాణాల్లో కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి దుకాణాల్లోని రికార్డులను సరుకు నిలువను లైసెన్సులను వారు అమ్మే పురుగు మందులను పరిశీలించారు.ఇకముందు స్టాక్‌లో తేడా ఉండవద్దు.ఈ సందర్భంగా ఆయా ఎరువుల దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లను, లైసెన్సులను పరిశీలించారు.ఈపాస్ యంత్రంలోని స్టాకు.. గోదాంలో ఉన్నటువంటి స్టాకు యూరియా బస్తాలను స్వయంగా లెక్కించి,సరి చూసారు.స్టాకులో స్వల్ప తేడాను గమనించి ఇకముందు ఈ విధంగా స్టాక్‌లో తేడా లేకుండా సరియైన విధంగా నిర్వహించాలని షాపు యజమానులను ఆదేశించారు.పురుగు మందులను శాంపుల్ టెస్ట్ చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. వర్షాల నేపథ్యంలో రైతులకు ఎరువులు, ఇతర సామాగ్రి విషయంలో ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. ఎరువుల, విత్తనాలు విక్రయాలు నిబంధనల ప్రకారం నాణ్యమైనవి విక్రయించాలని చేయాలని పేర్కొన్నారు.ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫజల్ బేగం జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 29 :** నాగుల చవితి పండుగను ఎల్లారెడ్డిపేట మండలంలో మంగళ వారం భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ పురోహితులు బ్రహ్మశ్రీ రాచర్ల దయానంద్ శర్మ హాన్మండ్ల శర్మ,బుగ్గ కృష్ణమూర్తి శర్మ విద్యాసాగర్ శర్మ, మధు గుండయ్య శర్మలు మాట్లాడుతూ సర్ప దోషం ఉన్నవాళ్లు ఈ రోజున నాగదేవతలకు పూజ చేస్తే సకల దోశాలు తొలగిపోతాయని అదృష్టం కలిసి వస్తుందన్నారు అలాగే పకృతిలో భాగమైన పాములను సైతం గౌరవించాలనేది నాగుల పంచమి పండగ ఉద్దేశమని వారు వివరించారు, ఈరోజున శుక్రుడు మిథున రాశిలోకి ప్రవేశించడం వల్ల అనేక శుభ యోగాలు కలుగుతాయని జులై 29న సిద్యోగం నుండి శుక్రుడు సంచారంతో లక్ష్మీనారాయణ యోగం ఏర్పడుతుందని వారు వెల్లడించారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ రేణుకాఎల్లమ్మ దేవాలయం,నారాయణపురం శిరిడి సాయిబాబా ఆలయంతో పాటు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మండలంలోని వివిధ గ్రామాలలోని వివిధ దేవాలయాలలో నాగుల చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు సామూహిక కుంకుమార్చాన నిర్వహించారు.నాగుల పంచమి సందర్భంగా శివుడికి అభిషేకాలు, నాగులకు పూజలు చేశారు. అదే విధంగా పుట్టలో పాలు పోసి మహిళలు నాగ దేవతకు పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయాల్లో అర్చకులు స్వామి వారికి ప్రత్యక పూజలు అబీషేకాలు ఆలంకరణ వంటి కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలు,భక్తులు, కొత్తగా పేళ్లియిన జంటలు కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు నాయకులు నాగులకు పాలు పోసి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకు న్నారు.దీంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి,ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రసాదాన్ని తీర్థాన్ని భక్తులకు వితరణ చేశారు.

## ప్రమాద భీమా చెక్కు అందజేత



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 29 :** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రానికి చెందిన ఎడ్ల రాజు నర్సయ్య గత సంవత్సరం డిసెంబర్ 28 వ తేదీన పొలం పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ గాతంతో మృతిచెందారు. దీనితో అందుకు సంబంధించిన సమాచారాన్ని సెస్ సిబ్బంది అధికారులకు ప్రమాదభీమా కోసం నివేదించారు.అందుకు సంబంధించిన ప్రమాదభీమా చెక్కు మృతుడి కుటుంబానికి మంజూరు కాగా భాధిత కుటుంబానికి మంజురైన 5 లక్షల రూపాయల చెక్కును ఈ రోజు మండల సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీచీటి లక్ష్మణ రావు అందె సుభాష్ ఎలగందుల నర్సింలు మండల పార్టీ ఉప అధ్యక్షులు ఆకుల మురలీమోహన్ గౌడ్ మీసం రాజం సీత్యానాయక్ దేవరాజు పర్షరాంరెడ్డి అంజిరెడ్డి సత్తయ్య బంటి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ పిపిని సన్మానించిన సిపి గౌస్




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 29 :** పోలీసులకు క్రిమినల్ కేసు దర్యాప్తులో తగిన సూచనలు ఇస్తూ నేరస్తులకు శిక్షలు పడేలా కృషి చేస్తున్న అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల లక్ష్మీ ప్రసాద్ ను కరీంనగర్ సిపి గౌస్ ఆలం ఘనంగా సన్మానించారు.

### కళ్యాణ లక్ష్మి చెక్కులతోపాటు

# తులం బంగారం కూడా ఇవ్వాలి

**-సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కల పంపిణి లో పాల్గొన్న కౌశిక్ రెడ్డి దంపతులు**





**చురకలు విలేఖరి హుజురాబాద్ జూలై 29 :** కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా వివాహం చేసుకున్న వారికి ఇస్తానన్న తులం బంగారం కూడా వెంటనే ఇవ్వాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు.కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద కుటుంబాల పెళ్లిళ్ల కోసం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన కార్యక్రమం చాలామంది జీవితాల్లో ఆసరా అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కల హామీల్లో భాగంగా కళ్యాణ లక్ష్మి పేరిట లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వము వచ్చిన తర్వాత వేల పెళ్లిళ్లు జరిగాయని వారందరికీ తులం బంగారం ఎప్పుడు ఇస్తారు చెప్పాల న్నారు.అనంతరం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అర్హులందరికీ పంపిణీ చేశారు. ఇల్లంతకుంట 34 కళ్యాణ లక్ష్మి చెక్కులు హుజురాబాద్ టౌన్ 19 చెక్కులు సుమారు 53 లక్షల 6వేల విలువగల చెక్కులను పంపిణీ చేశారు అలాగే కమలాపూర్ కి 12 లక్షల విలువగల 49 చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులతోపాటు కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగ నాగుల పంచమి వేడుకలు

**-భక్తిశ్రద్ధలతో పుజలు నిర్వహించిన భక్తులు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (29) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్,తిమ్మపుర్ తండ,ఫకీర్ కోండాపుర్,యామపుర్,వేములకుర్తి, బర్దిపుర్,ములరాంపుర్,ఎర్దండి, కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ, ఇబ్రహింపట్నం, అమ్మకపెట్, ఎర్రాపుర్, కేశాపుర్,కోజన్ కోత్తుర్ గ్రామలలో మంగళవారం నాగుల పంచమి వేడుకలు ఘణంగ జరిగాయి. ఈసంద్బంగా గ్రామలలోని దేవలయ కమిటీ సభ్యులు,పలువురు మహిళలు పాముపుట్టలో పాలు పోసేందు ఎర్పాట్లు చేశారు.గ్రామలలోని మహిళలు సమిపంలోని పాము పుట్టల వద్ద పాలు పోసెందుకు పెద్దసంఖ్యలో చేరుకోని నాగేంద్ర స్వామికి నైవేద్యం,పిండితో పాములు,జోన్న ప్యాలలు,పసుపు, కుంకుమ, కోబ్బరికాయ,వస్రంతో మెక్కును చెల్లించి అవుపాలు పోసి పుట్ట చుట్టు ఐదు ప్రదక్షిణలు చేసారు. అనంతరం ఒకరికి ఒకరు పసుపు కుంకుమ పెట్టుకున్నారు.హిందువులలో ఇది సనాతన ధర్మంగా వస్తున్న నాగ పంచమి కార్యక్రమం ఆరాధ్య దైవమైన నాగమణిని పూజించడం పాలు పోయడం ఆనవాయితీగా వస్తుందని, మహిళలకు పెళ్లి కానివారికి,పిల్లలు కానిచో వారికి ఉన్న దోషాలు తొలగి పోవాలని ఈ యొక్క నాగ పంచమి రోజు పాలు పోస్తే పిల్లాపాపలతో కుటుంబాలు బాగుంటాయని గ్రహ పీడలు తొలుగలని వేడుకున్నారు. అనతరం సమిపం లోని అలయలలో పుజలు నిర్వహించారు.ఇల్లకు వెళ్ళి మహిళలు తమ సోదరులకు ,తండ్రి కీ కల్లు కడటం అనవాయితిగా వస్తోంది. ఈకార్యక్రమంలో అయాగ్రామల మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీలు, అలయకమిటీ సభ్యులు, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

**-సీఐ ఇంద్రసేనారెడ్డి. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 29 :** వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ సురభి శ్రీధర్ చేస్తున్న సేవలు అభినంద నీయమని.గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్ అన్నారు. మంగళవారం గోదావరిఖని చంద్రబాబు కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు,గోదావరిఖని కళ్యాణ్ నగర్‌లోని.హాలీవుడ్ షూస్ నిర్వాహకులు షేక్ జాన్ మహమ్మద్,తాజ్ సహకారం తో వెలుగు సామాజిక స్వచ్ఛ ఆధ్వర్యం లో విద్యార్థులకు షూ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్ హాజరై షూ పంపించేశారు.అనంతరం వారు మాట్లాడారు హాలీవుడ్ షూ యాజమాన్యం సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో షూలు సాక్స్ లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థులకు సూచించారు.ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు క్రమం తప్పకుండా తమ పిల్లల్ని స్కూలుకు పంపించాలని అన్నారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల పిల్లలకు పిల్లలకు అవసరమయ్యే వాటిని అందిస్తామని సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు.వెలుగు సామాజిక స్వచ్ఛ సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమం లో పాఠశాల హెచ్ఎం కిరణ్ కుమార్, అధ్యాపకులు రామలక్ష్మి,స్వప్న తో పాటు బొల్లం మధు, షేక్ జాన్ మహమ్మద్, టి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# డప్పు రాధకు సఫల్ భారతీయ కళారత్న అవార్డు ప్రధానం



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూలై 29 :** హనుమకొండ లో సఫల్ భారతీయ కళారత్న అవార్డును వల్లంపల్లి నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రముఖ డప్పు కళాకారుని డప్పు రాధ అందుకున్నారు. రాష్ట్రంలో కళా రంగాల్లో అశేష ప్రతిభ కనబరిచినందుకుగాను సఫల్ భారతీయ ఫౌండేషన్ ఫౌండర్ పారుపల్లి శ్యాంసుంధర్ - శారద గార్లు నన్ను కళారత్న ఆవార్డుకు ఎంపిక చేసినందు ఆ సంస్థ అధినేతలకు నాహృదయ పూర్వక ధన్యవాదాలు.ఈ సందర్భంగా కళా రత్న అవార్డు గ్రహీత డప్పు రాధ మాట్లాడుతూ నేను కరీంనగర్ జిల్లా తిమ్మపూర్ మండలం మొగిలి పాలెం గ్రామానికి చెందిన వారమని. మా అమ్మ నాన్న అంతడుపుల రాజయ్య ప్రమీల గార్ల పుణ్యదంపతులకు రెండవ సంతానంగా జన్మించి చిన్న నాటి నుండి కళాలపై ఎక్కవగా ఆసక్తి ఉండి పండుగ సమయంలో నాటకాలు మరియు కోలాటాలు భజన పాటలు పాడుతున్నప్పుడు ముందు వరుసతో ఉండి తిలకంచి వాటిపై పట్టు సాధించడం జరిగింది.ఎంతో కాలం నుండి డప్పు కళాకారునిగా పలు కార్యక్రమాలలో పాల్గొనడం కాకుండా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలని ఉద్యమంలో డప్పును సంకన నేసుకుని ప్రతి పల్లె తిరుగుతు ప్రజలను మా ఆట,పాటలతో చైతన్యవంతులను చేసాను.అంతేకాకుండా వందలది మంది మహిళలకు కోలాటము శిక్షణ ఇచ్చి మంచి కళాకారులుగా తీర్చిదిద్దాను.అనేక మంది కళాకారులకు డప్పు శిక్షణ ఇచ్చి కళా రంగంలో కోలాటం, డప్పు, పాటలతో కళా రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను ప్రముఖ కళాకారునిగా గూర్తించి ఎంపిక చేసి కళరత్న అవార్డు ప్రధానం చేసిన సఫల్ భారతీయ ఫౌండేషన్ ఫౌండర్ పారుపల్లి శ్యాంసువర్ శారద మరియలు పారుపల్లి కిషోర్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## మృతునికి కుటుంబానికి న్యాయం చేయాలి



**చురకలు విలేకరి, వెల్గటూర్, జులై 29 :** ఈ నెల 17న హత్యకు గురైన సల్లూరి మల్లేష్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరం అభినవ్ డిమాండ్ చేశారు. మంగళవారం వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీగా వెళ్లి మండల తహసీల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హత్యకు గురైన మల్లేష్ కుటుంబానికి న్యాయం చేయాలని, హత్యతో ఆరుగురు వ్యక్తులకు సంబంధం ఉంటే ముగ్గురిని మాత్రమే పోలీసులు అరెస్టు చేశారని, మల్లేష్ హత్య కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించి, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుదర్శన్, కుమారస్వామి, గొల్ల రాజమల్లు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన మాజీ జడ్పీ చైర్ పర్సన్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 29 :** సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మంగళ వారం జగిత్యాల మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు.ఈ సందర్బంగా జగిత్యాల నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కేటీఆర్ దావ వసంత సురేష్ కు సూచించారు.

## ఘనంగా నాగుల పంచమి



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 29 :** ధర్మపురి పట్టణ కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో మంగళవారం నాగుల పంచమి పండుగను మహిళలు భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఆలయాలను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పాముల పుట్టలో నాగ దేవతలకు పాలు పోసి పూజించారు.నాగుల పంచమి సందర్భంగా ధర్మపురి క్షేత్రానికి భక్తులు భారీగా తరలివచ్చారు. పవిత్ర గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంతో పాటు అన్ని అనుబంధ ఆలయాల్లో బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు.

## తెలంగాణ సాహితి శిఖరం సినారె

**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 29 :** తెలంగాణ సాహితీ శిఖరం, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి. నారాయణ రెడ్డి జయంతిని మంగళవారం స్థానిక దేవిశ్రీ గార్డెన్ కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కళాశ్రీ అధినేత గుండేటి రాజు మాట్లాడుతూ సినారే సాహిత్యం ముందు తరాలకు ఆదర్శమని, నాడు సినీ గీతాలతో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టిన మధుర గీతాల రచయిత సినారే అని కొనియాడారు. అనంతరం సినారే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అడ్మిన్ అయిత అనిత, లక్కారాజు శ్రీలక్ష్మి, ములస్తం లావణ్య, మద్దెల ప్రభాకర్, ఓదెల గంగాధర్, సవిత కంకటి, రుద్రాంగి రాధ, రుద్రాంగి రమాదేవి, రుద్ర మాణిక్యం, డాక్టర్ శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 31న గొర్రెల పెంపకందారుల మహాసభ

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 29 :** ఈ నెల 31న కరీంనగర్ జిల్లా కేంద్రం జగిత్యాల రోడ్డులో గల ఇందిరా ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 18వ వార్షిక అత్యవసర మహాసభ నిర్వహిస్తున్నట్లు గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి కొత్తగా ఏర్పడిన జిల్లాలకు గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్లను ఏర్పాటు, ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం ఫిక్స్‌డ్ డిపాజిట్లను, వడ్డీ డబ్బులను జిల్లాలకు పంపిణీ చేసే ప్రక్రియను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ మహాసభ నిర్వహణకు కృషి చేసిన పెద్దపల్లి కలెక్టర్, జిల్లా పశువైద్యాధికారికి గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు సలేంద్ర రాములు యాదవ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్మార్ మల్లేష్ యాదవ్, చిలారపు పర్వతాలు యాదవ్, రాష్ట్ర కార్యదర్శులు వేల్పుల నాగరాజ్ యాదవ్, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, కాల్వ మల్లేశం యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాత రాజ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మేకల నర్సయ్య యాదవ్,ఉపాధ్యక్షుడు బత్తిని లక్ష్మణ్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.మహాసభకు పెద్ద సంఖ్యలో రావాలని పిలుపనిచ్చారు.

## ఘనంగా నాగ పంచమి వేడుకలు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూలై 29 :** తిమ్మాపూర్ మండలం అలుగునూర్ లోని శ్రీ వెంకటేశ్వర కాలనీ లో స్థానిక దేవాలయ కమిటీ అధ్యక్షులు చిందం నరసయ్య ఆధ్వర్యంలో నాగ పంచమి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నాగ పంచమి పండుగ సందర్భంగా కాలనీలోని శ్రీ సంతాన నాగేంద్ర స్వామి దేవాలయానికి భక్తులు,మహిళలు, వివిధ ప్రాంతాల నుండి త అశేష సంఖ్యలో ప్రజలు తరలివచ్చి పుట్టలో పాలు పోసి నాగదేవతలను పూజించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షులు చిందం నరసయ్య మాట్లాడుతూ హిందూ ధార్మిక ఆచారంలో నాగదేవత పూజ అనేది ఎంతో విశిష్టమైనదని తెలిపారు. నాగదేవతలను పూజించడం వల్ల సర్పభయాలు తొలగిపోతాయని , కుటుంబ శ్రేయస్సు , సంతాన భాగ్యం కలుగుతుందని శ్రీ సంతాన నాగేంద్ర స్వామి దేవాలయానికి వచ్చే భక్తుల ప్రగాఢ విశ్వాసం అన్నారు.

## భారతీయ త్రీడీ కళకు యూకే పేటెంట్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 29 :** అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్, మెకానికల్ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్ ఎస్ ఆర్ కృష్ణ ఆధునిక పద్ధతులను ఉపయోగించి సృష్టించిన 10 త్రీడి డిసైన్స్ కి అరుదైన గౌరవం దక్కింది. యుకె కి చెందిన అధికారక ఇంటలెక్చువల్ ప్రాపర్టీ పేటెంట్ ఆఫీస్ వారు ఈ 10 త్రీడీ డిజైన్స్ పేటెంట్ హక్కులను కృష్ణ పేరు మీద నమోదు చేశారు. దాదాపు 14 ఏళ్ల నుంచి తాను త్రీడీ కళపైన చేస్తున్న కృషికి గుర్తింపుగా తాను వేసిన త్రీడి డిజైన్స్ కి యూకే పేటెంట్ హక్కులు రావడం గర్వంగా ఉందని కృష్ణ తెలిపారు. భారత దేశంలో పుట్టిన ఎన్నో సాంకేతిక విజ్ఞాన శాస్త్రాలలో త్రీడీ కళ కూడా ఒకటని కృష్ణ అభిప్రాయపడ్డారు. ఈ విజయానికి ముందు నుంచి సలహాలు ఇస్తూ ప్రోత్సహించిన మెకానికల్ ప్రొఫెసర్ శ్రీధర్ రెడ్డి కి, కళాశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ కి, వైస్ ప్రిన్సిపల్ ఉదయ్ కుమార్ కి, తోటి ఉద్యోగులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక

**చురకలు విలేకరి, రాయికల్, జులై 29 :** సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు అన్నారు. మంగళవారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలం లోని మూట పెల్లి గ్రామంలో కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే ఉచిత కంటి వైద్య,ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. శిబిరంలో 84 మందికి కంటి పరీక్షలు చేయగా 12 మందిని ఆపరేషన్ కోసం గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్ కు వైద్యతో



సహా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. రాయికల్ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు పట్టణ తో పాటు మారుముల గ్రామాల్లో విస్తరిస్తున్నా మన్నారు. లయన్స్ క్లబ్ సుమారు 2893 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్,మాజీ జడ్పీలు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య, ప్రధాన కార్యదర్శి బొడ్డం అంజిరెడ్డి,కోశాధికారి బెక్కం తిరుపతి, క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,కట్ల నర్సయ్య, జిల్లాల సూర్యం రెడ్డి, సాంబారు శ్రీనివాస్, గ్రామీణ వైద్యులు రమేష్, గ్రామ నాయకులు మంద రమేష్, ఏలేటి రాజేందర్, అరె శ్రీనివాస్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొసీడింగ్ అందజేత



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 29 :** కోరుట్ల మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రభుత్వ నుండి మంజూరైన రూ. 3 లక్షల ప్రొసీడింగ్ ను మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు దేవాలయ అభివృద్ధి పట్ల జువ్వాడి నర్సింగరావు చూపిన శ్రద్ధను అభినందించారు. ఆలయ అభివృద్ధి పనుల్లో ఈ నిధులు శిఖర గోపురం, మంటపం, పవిత్ర ప్రాంగణం సౌందర్యపరిష్కరణల కోసం ఉపయోగించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## చిల్వకోడూరులో వనమహోత్సవం



**చురకలు విలేకరి, గొల్లపల్లి, జులై 29 :** గొల్లపల్లి మండలం చిల్వ కోడూరు గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా మంగళవారం నాలుగు ఎకరాల గౌడ సొసైటీ భూమిలో 6000 ఈత, ఖర్జూర మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాం రెడ్డి, ఎక్సైజ్ శాఖ ఎస్సై జమీల్ , ఈజీఎస్ ఏపీవో వేణు , టెక్నికల్ అసిస్టెంట్ రాజేందర్ , ఫీల్డ్ అసిస్టెంట్ పాషా, గౌడ సొసైటీ అధ్యక్షుడు తాండ్ర చెన్నయ్య ఎక్సైజ్ శాఖ సిబ్బంది, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## భక్తులకు ఆవుపాలు పంపిణీ




**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జులై 29 :** నాగుల పంచమిని పురస్కరించుకొని వాసవి క్లబ్ గ్రేటర్ మెట్ పల్లి ఆధ్వర్యంలో మంగళవారం ఆవుపాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొండూరి రాజేష్, కార్యదర్శి ముక్క నరేష్, మాజీ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, తాటికొండ శ్రీధర్, రమేష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించాలి



**చురకలు విలేకరి, గొల్లపల్లి, జులై 29 :** ఈ నెల 25 తేదీన హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో జిల్లా నుంచి పాల్గొన్న గొల్లపల్లి మండలం లక్ష్మి పూర్ గ్రామానికి చెందిన చేపూరి మోక్షిత మెరుగైన ప్రదర్శన కనబరిచి కాంస్య పతకం గెలిచిన మోక్షత ను మాజీ ఎంపీటీసీ గోవిందుల లావణ్య జలపతి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుం బానికి చెందిన మోక్షిత రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరచడం అభినం దనీయమన్నారు. గ్రామీణ స్థాయిలో ఎంతో మంది క్రీడాకారుల్లో ప్రతిభ దాగి ఉన్నదని, అందులో భాగంగానే రాష్ట్ర స్థాయిలో పథకం గెలిచిన మోక్షిత ని తన విజయానికి గ్రామీణ స్థాయి క్రీడాకారులకు ఉచిత శిక్షణ ఇస్తున్న కోచ్ మహేందర్ పటేల్ కి కృతజ్ఞతలు తెలిపారు. విజయం సాధించిన క్రీడా కారిణిని జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ గువ్వా శ్రీనివాస్,డివైఎస్ఓ రవికుమార్, బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి ,అసోసియేషన్ సభ్యులు రాజు రాజేందర్, సీనియర్ జాతీయ స్థాయి క్రీడాకారిని సోనియా అభినందించారు.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి సహాయం



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 29 :** ధర్మపురి మండలం జైన గ్రామంలో గత నెల జరిగిన రోడ్డు ప్రమాదంలో దమ్మన్నపేటకు చెందిన దూడ శైలజ అనే మహిళ మరణించగా తన భర్త దూడ సత్తయ్యతో పాటు తమ కూతురుకు తీవ్ర గాయాలు కాగా బాధిత కుటుంబానికి దమ్మన్నపేట గ్రామస్తులు కలిసి రూ. 2.07 లక్షలు సాయం అందించి అండగా నిలిచారు. దమ్మన్నపేట గ్రామానికి చెందిన దూడ సత్తయ్య గ్రామపంచాయతీ కార్మికుడిగా పని చేస్తుండగా గత నెల జరిగిన రోడ్డు ప్రమాదంలో తన భార్య శైలజ మృతిచెందగా తనకు, తన చిన్న కూతురుకు తీవ్ర గాయాలయ్యాయి. బాధిత కుటుంబానికి సాయం అందించాలనే ఉద్దేశంతో దమ్మన్నపేట గ్రామానికి చెందిన అల్లకొండ భూమేష్ అనే యువకుడు గత నెల మన ఊరు దమ్మన్నపేట వాట్సాప్ గ్రూప్ లో మెసేజ్ చేసి సాయం అందించాలని కోరాడు. వాట్సప్ గ్రూపులో ఉన్న గ్రామస్తులు స్పందించి రూ. 2.07 లక్షలు సాయం అందించారు. వాటిలో సత్తయ్య కూతుళ్ళ పేరుతో బ్యాంకు లో రూ.2 లక్షలు ఫిక్స్ డ్ డిపాజిట్ చేయించగా డిపాజిట్ బాండ్లతో పాటు రూ. 7 వేల నగదును స్థానిక ఎస్సై ఉదయ్ కుమార్ మంగళవారం సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ కలిసి అందించారు.

## ప్రభుత్వ నిబంధన మేరకు ఇంటి నిర్మాణం చేపట్టాలి



**చురకలు విలేకరి, రాయికల్, జులై 29 :** ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవాలని రాయికల్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని 6,10,12 వార్డులలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి,ఆన్లైన్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వారు సూచించిన స్థలాన్ని చదును చేసి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్స్ కు తగ్గకుండా 600 స్క్వేర్ ఫీట్స్ కు పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి.వెంకటి, హౌసింగ్ ఎ.ఇ పి. తిరుమల,మున్సిపల్ సిబ్బంది రజాక్,గంగారెడ్డి, అశోక్ వార్డు కమిటీ సభ్యులు మచ్చ శేఖర్, బాపురపు రాజీవ్, నాయకులు శివ,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు చేసేంతవరకు ఉద్యమిస్తాం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,జులై 29 :** గత ఎన్నికల మేనిఫెస్టోలో ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను అమలు చేయాలని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినిపెల్లి ఆనంద్ రావు, యాళ్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ న్యూ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బండం బాపురెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1 వరకు సిపిఎస్ రద్దు చేయని పక్షంలో 10000 మంది ఉపాధ్యాయులతో హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద ధర్నా చేస్తామని వారన్నారు. బాపురెడ్డి క్రమశిక్షణ గల వ్యక్తి అని, మూడు దశాబ్దాలపైగా ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసి ఎంతోమంది విద్యార్థులను ఉత్తములుగా తయారు చేసిన ఘనత బాపురెడ్డిదేనని అన్నారు. అనంతరం బాపురెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎనుగంటి వేణు గోపాల్, ఉపాధ్యాయులు ప్రభాకర్, పద్మారాణి, ఉస్మాన్, శ్రీలత, సుధారాణి, సరిత, యమున, తిరుపతి, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టమ్ విరాళం



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 29 :** ముంబైలో ఉంటున్న ధర్మపురి పట్టణానికి మధు మహదేవ్ తమ తల్లిదండ్రులు మధు కాశమ్మ, సాంబయ్యల జ్ఞాపకార్థం 20 వేల రూపాయల విలువ గల అత్యాధునిక సౌండ్ సిస్టమ్ ను ధర్మపురి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు విరాళంగా ఇచ్చారు. చదువుకున్న పాఠశాలపై మమకారంతో ఈ విరాళం అందిస్తున్నట్లు మహదేవ్ తెలిపారు. గతంలో కూడా వీరు పాఠశాల రక్షణ నిమిత్తం 20 వేల రూపాయలతో ఇనుప తలుపులను తయారు చేయించారు. మధు మహదేవ్ కుటుంబ సభ్యులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల మహేందర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం కాసర్ల నరసింహా మూర్తి, గొల్లపెల్లి గణేశ్, కవిత, రమేష్, వంశీ కృష్ణ, పద్మ, జ్యోతి, అతియ బేగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-కెసిఆర్ కేటీఆర్ మెప్పుకోసమే కౌశిక్ విమర్శలు**

**-కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్**

**-ఫోన్ టాపింగ్ పై ఎమ్మెల్యే అనవసర రాద్ధాంతం**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జులై 29 :** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అన్నారు.మంగళ వారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్,కేటీఆర్ మెప్పు పొందడానికే కౌశిక్ రెడ్డి సంచలనాల కోసం విమర్శలు చేస్తున్నాడని,అభివృద్ధిని గాలికి వదిలే సాడని ఆయన మండి పడ్డారు.కాంగ్రెస్ పాలనలో విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నా మని,గడిచిన 18నెలల్లో నియోజక వర్గంలోని ఐదు పాఠశాలలకు కోటి 13 లక్షల నిధులు ఖర్చు చేశామని, తాగు నీటి సమస్యకు పరిష్కారం కోసం కోటి రూపాయలు మంజూరు చేయించామని అన్నారు.ఉప ఎన్నికల సమయంలో అడ్డగోలుగా ప్రొసీడింగులు ఇచ్చి తరువాత రెండేళ్ల విప్ గా,ఎమ్మెల్సీగా ఉండి కౌశిక్ రెడ్డి ఏం చేయలేక పోయారని ఆయన విమర్శించారు.అంజనేయస్వామి దేవాలయ ప్రహరీ, 20 లక్షలతో కమ్యూనిటీ హాలు ఏర్పాటుకు పనులు త్వరలో చేపడుతున్నామని వెల్లడించారు. గతంలో ఇక్కడి నుండి నాయకత్వం వహించి ఉన్నత పదవులు అనుభ వించిన వారు ఈ ప్రాంతంలో ఎప్పటి నుండో పెండింగ్ లో ఉన్న పనులకు శ్రద్ధ చూపలేదని ఉద్దేశించి అన్నారు. పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మోక్షం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో ఎంజెపి పాఠశాలలో గణనీయంగా విద్యార్థుల సంఖ్య పెరిగిందని,ఆయా మండలాలలో సొంత భవనాలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుం టున్నామని అన్నారు. డైట్,కాస్మటిక్ చార్జీలను పెంచామని, పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పని కాంగ్రెస్ 18 నెలలలో చేసి చూపించిం దని,రేషన్ కార్డులు,సన్న బియ్యం, మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం లాంటివి తీసుకొచ్చిందని అన్నారు.

**ఆరోగ్యారెంటీలు విజయవంతంగా అమలు : ప్రణవ్**

ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం హాస్యాస్పదమని.. కళ్ళు ఉండి కూడా చూడలేని స్థితిలో బిఆర్ఎస్ నాయకులు ఉన్నారని కాంగ్రెస్ నేత ప్రణవ్ ఎద్దేవా చేశారు. ఉచిత బస్సు ద్వారా కోటి 30 లక్షల టిక్కెట్లు మహిళలకు ఇవ్వగా రూ.52 కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నా రని, రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ కూడా చేశామని, తొమ్మిది రోజులలో రూ. 9 వేల కోట్లు రైతు భరోసా ఇచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదని, రైతులకు బోనస్ పూర్తిస్థాయిలో అందజేశామని ఈ సంవత్సరం కూడా అదే తరహాలో ఇస్తామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పులకు నెలకు 5,6 వేల కోట్ల వడ్డీ కట్టాల్సి వస్తుందని, అయినా భారం అనుకోకుండా పనులు చేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి నెలకు 4వేల రూపాయలు ఆదా అవుతోందని అన్నారు.

**ఫోన్ ట్యాపింగ్ సూత్రదారులు గులాబీ నేతలే**

ముఖ్యమంత్రి ప్రైవేట్ హ్యాకర్లతో ఫోన్లు హ్యాకింగ్ చేయించామని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆరోపించడం సిగ్గుచేటని ప్రణవ్ మండిపడ్డారు.నిరాధార ఆరోపణలు చేసి అల్ప సంతోషం పొందే కౌశిక్ రెడ్డికి, ముఖ్యమంత్రిని విమర్శిస్తే గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఫోన్ టాపింగ్ దేశంలోనే మొట్ట మొదటగా మొదలుపెట్టింది బిఆర్ఎస్ పార్టీ అని ఆది ఆధారాలతో సహ రుజువైందని గుర్తుచేశారు. కౌశిక్ రెడ్డి తన పెద్ద బాస్ చిన్న బాస్ ల మెప్పు పొందడానికి ఇదంతా చేస్తున్నాడని, ఆయనది ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి కాదని హితవు పలికారు. రాష్ట్రంలో బిజెపి, టిఆర్ఎస్ కుమ్మక్కు య్యాయని సీఎం రమేష్ ప్రకటనతో తేటతెల్లమైందని ప్రణవ్ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ కుమార్, హనుమాన్ దేవాలయ చైర్మన్ కొలిపాక శంకర్, పంజాల రామ్ శంకర్ గౌడ్,చందమల్ల బాబు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### హెచ్టి సర్వీసుల

# మంజూరుకు సింగిల్ విండో వ్యవస్థ

**-జగిత్యాల ఎన్పిడిసిఎల్ ఎస్ఈ సుదర్శనం**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 29 :** వినియోగదారుల సౌకర్యార్థం హెచ్టి సర్వీసుల మంజూరును వేగవంతం చేయడానికి సింగిల్విండో వ్యవస్థ దోహదపడుతుందని జగిత్యాల టిజి ఎన్పిడిసిఎల్ ఎస్ఈ సుదర్శనం అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ హెచ్టి 11 కెవి, 33 కెవి, ఆపై వోల్టేజి సర్వీసుల మంజూరును సరళీకృతం చేయడానికి హెచ్టి మాని టరింగ్ సెల్ ను సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేశామని, హెచ్టి సర్వీసులు దరఖాస్తులను ఏడి ఈ కమర్షియల్ అధికారి మానిటర్ చేస్తారన్నారు.11 కెవి దరఖాస్తులను పరిశీలించి ఫీజిబిలిటి ఉంటే రెండు రోజుల్లో అప్లోడ్ చేస్తామని,33 కెవి దరఖా స్తులను పరిశీలించి వాటికి కావాల్సిన మౌళిక వసతుల ఏర్పాటు తర్వాత సమయానుగుణంగా మంజూరు చేస్తామన్నారు. సింగిల్ విండో వ్యవస్థతో త్వరితగతిన సర్వీసులు మంజూరు అవుతాయని,ప్రతిసారి కార్యాలయాలనికి రాకుండా దరఖాస్తులను(ట్రాక్ చేసుకునే వీలుందని, వినియోగదారులు దరఖాస్తులు స్థితిగతులను ఎప్పటి కప్పుడు ఎస్ఎంఎస్ ద్వారా వినియో గదారులకు చేరవేస్తామని తెలిపారు.

### ఆర్.జి-త్రీలో పర్యటించిన

# సింగరేణి ఫారెస్ట్రీ అడ్వైజర్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జులై 29. +** సింగరేణి సంస్థ (రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-1, 2 ఉపరితల గనులను మంగళ వారం సింగరేణి ఫారెస్ట్రీ అడ్వైజర్ ఎం.సి.ఫర్గెయిన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఓసిపి-2 ఉపరితల గని పరిధిలోని ఓ.బి.డంపు పై ఉన్న 65 హెక్టార్ల భూమిని ప్రభుత్వ అటవీ శాఖకు అప్పగించడానికి చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఓసియం-1ఉపరితల గని ఓ.బి.డంప్ పై నాటిన మొక్కలను పరిశీలించారు.ఈ సందర్భం గా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు వారికి వివరాలు తెలియజేశారు.వారితోపాటు డీ.ఎఫ్.ఓ.శివయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, ఫారెస్ట్ అధికారి బి. కర్ణ, ఎస్టేట్స్ విభాగా ధిపతి కె.ఐలయ్య, సర్వే విభాగాధిపతి డి.జనార్దన రెడ్డి, ఎఫ్.ఆర్.ఓ. రమేష్, పర్యావరణ అధికారులు కిషన్, టి. నాగే శ్వర రావు, జూనియర్ ఫారెస్ట్ అధికారి మేఘన ఇతర అధికారులు ఉన్నారు.

### గ్రామాల్లో గంజాయి

# విక్రయిస్తే కఠిన చర్యలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జులై 29:** కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా గంజాయి ఇతర ఇతర మత్తుపదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కమానుపూర్ ఎస్సై కొట్టు ప్రసాద్ హెచ్చరించారు. బుధవారం కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద వివిధ అంశాలపై ఆయన ప్రజలతో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. గంజాయి వల్ల యువత పెడదారిన పడుతుందని దీన్ని రూపుమాపే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. అలాగే ఎవరైనా గంజాయిని గ్రామాల్లో విక్రయిస్తే వారి వివరాలను పోలీస్ స్టేషన్లో తెలియజేయాలని వారి పేరును గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. అలాగే వాహనాదారులు హెల్మెంట్ తప్పకుండా అవి వాడాలని అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపిస్తే ప్రమాదాలు జరుగుతాయని అన్నారు. నిషేధిత గంజాయి మరియు డ్రగ్స్ పై ప్రభుత్వం ఆంక్షలు విధించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ రహీం, సిబ్బంది శంకర్ రమేజ్, పసి, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా ప్రభుత్వం

# మాటలకే పరిమితం

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జులై 29:** ప్రజా ప్రభుత్వం మాటలకే పరిమితం అయ్యిందని ఇచ్చిన హామీలు నెరవేర్చ డంలో పూర్తిగా విఫ లం అయ్యిందని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొలుగూరి సూర్య కిరణ్ విమర్శించారు మంగళవారం హుజురాబాద్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజుల పేరిట లక్షల రూపాయలు దోచుకుంటుంటే ప్రభుత్వం నిద్రమత్తులో ఉందని మండిపడ్డారు. ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలైన ఐదు లక్షల విద్యా భరోసా, ఎలక్ట్రిక్ స్కూటర్లు ల్యాప్ టాప్లు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. గురుకులాలలో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నాయని, హుజురాబాద్ పట్టణంలో ఉన్న గురుకులాల్లో విద్యార్థులను ఎలుకలు కొరికిన ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాలలో సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మండలానికి ఒక ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్ నిర్మిస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని కానీ ఒక్క స్కూలు కూడా నిర్మించలేదని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పి పబ్బం గడుపుకుంటుంది తప్ప రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని తక్షణమే విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రోహిత్, నవీన్, సందీప్, రాజు, రాజశేఖర్, అనిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేసు నమోదు

**చురకలు విలేఖరి వీణవంక జులై 29:** వీణవంక మండలంలో శ్రీ కనకదుర్గ వైన్స్ షాప్ లో పని చేస్తున్నటువంటి గుర్రం దేవరాజు, పూదరి రతన్,పచ్చిమట్ల శ్రీనివాస్ అనే వ్యక్తులు యజమానికి తెలియకుండా నమ్మక ద్రోహం చేసి దాదాపు 6 లక్షల డబ్బును దుర్వినియోగం చేసి వినియోగించుకున్నారని తెలిసి వైన్ షాప్ యజమాని మార్క సంపత్ గౌడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### నాగేంద్ర స్వామి దేవాలయంలో

# కౌశిక్ దంపతుల పూజలు



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జులై 29:** నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్థానిక పట్టణంలోని నాగేంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణ శుద్ధ పంచమి సందర్భంగా ఆయన తన సతీమణి శాలిని రెడ్డితో కలిసి దేవాలయాన్ని సందర్శించారు. ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భక్తులతో మాట్లాడారు. హుజురాబాద్ నాగేంద్ర స్వామి దేవాలయానికి తెలియని శక్తి ఉందని.. కోరిన కోరికలు నెరవేరతాయని ఆయన అన్నారు. దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా నిధుల మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# అమరవీరుల సంస్మరణ వారాన్ని పోరాటోత్తేజంతో పాటించండి

భారత విప్లవ మహానాయకులు, మనపార్టీ సంస్థాపక నాయకులు, ఉపాధ్యాయులు అమరులు కామ్రేడ్ చారుమజుందార్, కామ్రేడ్ కన్హయ్ చటర్జీ రూపొందించిన దీర్ఘకాల ప్రజాయుద్ధ మార్గంలో సాగుతూ మనదేశంలో గత సంవత్సర కాలంలో దాదాపు 357 మంది అమరులయ్యారు. వీరిలో 136 మంది మహిళా కామ్రేడ్స్ వున్నారు. గ్రామీణ ప్రజలు 34 మంది వున్నారు.అమరులలో బిహార్, ఝార?ండ్ రాష్ట్రాలలో 14 మంది, తెలంగాణలో 23 మంది, దండకారణ్యంలో 281 మంది, ఆంధ్ర-ఒడిశా స్పెషల్ జోన్/ఏపీ లో 9 మంది, మహారాష్ట్ర-మధ్యప్రదేశ్-ఛత్తీస్ గఢ్ (ఎంఎంసీ) స్పెషల్ జోన్ లో 8 మంది, ఒడిశాలో 20 మంది, పశ్చిమ కనుమల్లో ఒకరు, పంజాబ్ లో ఒకరు ఉన్నారు. అనారోగ్యాలతో 4, సరైన వైద్యం అందకపోవడంతో 3, దుర్ఘటనలో ఒకరు, బూటకపు ఎన్కౌంటర్లలో 80, చుట్టివేత దాడుల్లో 269 మంది అమరులయ్యారు. అమరులైన వారిలో స్థాయిల వారీగా చూసినపుడు, మనపార్టీ ప్రధాన కార్యదర్శి సహా నలుగురు కేంద్రకమిటీ సభ్యులు, 16 మంది రాష్ట్రకమిటీ స్థాయి కామ్రేడ్స్ (కగార్ దాడుల్లో 15 మంది, అనారోగ్యంతో ఒకరు), 23 మంది జిల్లా కమిటీ స్థాయి కామ్రేడ్స్, 83 మంది ఏసీ/పీపీసీ స్థాయి కామ్రేడ్స్, 138 మంది పార్టీ సభ్యులు, 17 మంది పీ.ఎల్.జీ.ఏ. సభ్యులు, 6 మంది ప్రజా నిర్మాణాల వారు, 34 మంది ప్రజలు ఉన్నారు. మొత్తం 357 మందిలో 36 మంది వివరాలు దొరకలేదు. అమరుల్లో ఎక్కువమంది కగార్ యుద్ధంలో అమరులయ్యారు. చుట్టివేత దాడిలో చిక్కుకున్న నిరాయుధ కామ్రేడ్స్ ను, గాయపడ్డ వారిని ప్రభుత్వ సాయుధ బలగాలు పట్టుకుని హత్య చేసాయి.అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో ఈ సంవత్సరకాలంలో కొంతమంది కామ్రేడ్స్ అమరులయ్యారు. మనదేశంలో, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో అమరులైన కామ్రేడ్స్ కందరికీ మన కేంద్రకమిటీ వినమ్రంగా శ్రద్ధాంజలి ఘటిస్తోంది. అమరుల కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు సంతాపాన్ని, సంవేదనను తెలియజేస్తోంది.ఈ సందర్భంగా అమరులందరి స్మృతిలో 2025 జూలై 28 నుంచి ఆగస్టు 3 వరకు అమరుల సంస్మరణ వారాన్ని వారి త్యాగాల స్ఫూర్తితో, విప్లవ సంకల్పంతో, పోరాటోత్తేజంతో జరుపుకోవాలనీ, పార్టీని, పీ.ఎల్.జీ.ఏ.ను, ఐక్యసంఘటనను /ప్రజానిర్మాణాలను, విప్లవోద్యమాన్ని కాపాడుకుందామనీ దేశవ్యాప్త విప్లవోద్యమ నిర్మూలన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘాతక 'కగార్' యుద్ధాన్ని విఫలం చేసేందుకు విశాల ప్రజారాశులను వర్గపోరాటంలో, గెరిల్లాయుద్ధంలో సమీకరిద్దామని యావత్తు పార్టీ, పీ.ఎల్.జీ.ఏ. బలగాలకు, విప్లవ ప్రజానిర్మాణాలకు, యావత్తు ప్రజానీకానికి సీపీఐ (మావోయిస్టు) కేంద్రకమిటీ పిలుపునిస్తోంది.

గత సంవత్సరకాలంలో అమరులైన కేంద్రకమిటీ, రాష్ట్రకమిటీ స్థాయి కామ్రేడ్స్ ఆదర్శనీయ జీవిత విశేషాలను సంక్షిప్తంగా చూద్దాం

కామ్రేడ్ బసవరాజు (నంబాల కేశవరావు) : ఆయన వయసు 71 సంవత్సరాలు.

దండకారణ్యంలోని మాడ్ డివిజన్ లోని గుండెకోట్ ప్రాంతంలో మే 21 నాడు జరిగిన చుట్టివేత దాడిలో ఆయన అమరుడయ్యారు. కామ్రేడ్ బసవరాజు (బీఆర్) 1974 చివర్లో విప్లవ విద్యార్థి సంఘ సభ్యుడిగా చేరారు. 1975లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాడికల్ విద్యార్థి సంఘ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. ఉత్తర తెలంగాణ గెరిల్లా జోన్ పర్ స్పెక్టివ్-దండకారణ్య ఉద్యమ పర్ స్పెక్టివ్ సర్క్యులర్ ప్రకారం ఆనాటి రాష్ట్రకమిటీ దండకారణ్య ప్రాంతానికి 7 దళాలను పంపింది. ఆ సమయంలో తూర్పుగోదావరి- విశాఖపట్నం జిల్లాల్లోకి పంపబడిన దళానికి కామ్రేడ్ గంగన్న పేరుతో కమాండర్ గా ఉన్నారు. 1983లో రెండు దళాలకు నాయకత్వాన్ని అందించే కో-ఆర్డినేటర్ గా బాధ్యతలు చేపట్టి జిల్లాకమిటీ సభ్యుడిగా ఎదిగారు. 1985లో డివిజనల్ (జిల్లా) కమిటీ కార్యదర్శి బాధ్యతలు చేపట్టారు. 1987లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడయ్యారు. 1991లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా, కేంద్రకమిటీ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టారు. 2001లో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు) (పీపుల్స్ వార్) కాంగ్రెస్ లో కేంద్రకమిటీ సభ్యుడిగా ఎన్నికయి, పొలిట్ బ్యూరో సభ్యుడిగా, సెంట్రల్ మిలిటరీ కమిషన్ ఇంచార్జ్ గా బాధ్యతలు చేపట్టారు. ఈశాన్య భారతంలో జాతుల విముక్తి కోసం సాయుధ పోరాటం చేస్తున్న కొన్ని సంస్థలతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉమ్మడిగా పోరాడడానికి ఒప్పందాలు కుదుర్చుకోవడానికి కృషి చేసారు. 1998లో పీపుల్స్ వార్, పార్టీ యూనిటీల ఐక్యతా కృషిలో పాల్గొన్నారు. 2004లో పీపుల్స్ వార్, ఎంసీసీఐ పార్టీలు కలిసి సీపీఐ (మావోయిస్టు)గా ఏర్పడడానికి కారణమైన ఐక్యతా కృషిలో ఆయన ముఖ్యమైన పాత్ర పోషించారు. 2013లో సీపీఐ (మావోయిస్టు), నక్సల్బరీ పార్టీల ఐక్యతా కృషిలో ముఖ్యమైన పాత్ర పోషించారు. 2007లో ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్ లో మరోమారు కేంద్రకమిటీ సభ్యుడిగా, పొలిట్ బ్యూరో సభ్యుడిగా ఎన్నికయ్యారు, మరోమారు సెంట్రల్ మిలిటరీ కమిషన్ ఇంచార్జ్ గా బాధ్యతలు చేపట్టారు. 2017 వరకు అదే బాధ్యతల్లో కొనసాగారు. 2017 నుండి ఇప్పటివరకు గత 8 సంవత్సరాలుగా సీపీఐ (మావోయిస్టు) ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ వచ్చారు.51 సంవత్సరాల తన విప్లవ జీవితంలో కామ్రేడ్ బసవరాజు భారత విప్లవోద్యమానికి గొప్ప సేవలు (కంట్రిబ్యూషన్) అందించారు. 1970వ దశకంలో వరంగల్-హన్మకొండ-కాజీపేట ప్రాంతంలో విప్లవ విద్యార్థి - యువజన ఉద్యమాన్ని నిర్మించారు. 1980వ దశకంలో దండకారణ్య విప్లవోద్యమ నిర్మాతల్లో ఒకరిగా నిలిచారు. 1990వ దశకంలో ఉత్తర తెలంగాణ, దండకారణ్య ఉద్యమాలను గెరిల్లా జోన్ స్థాయి ఉద్యమాలుగా అభివృద్ధి చేయడంలో ప్రత్యక్ష నాయకత్వాన్ని అందించారు. 2000 నుండి 2017 వరకు దండకారణ్యం, బిహార్ - ఝార?ండ్ గెరిల్లా జోన్లను విముక్తి ప్రాంతాలుగా అభివృద్ధి చేసే లక్ష్యంతో ప్రజావిముక్తి గెరిల్లా సైన్యాన్ని (పీ.ఎల్.జీ.ఏ.ను) ఏర్పాటు చేయడంలో, గెరిల్లాయుద్ధాన్ని/ప్రజాయుద్ధాన్ని ఉన్నత స్థాయికి అభివృద్ధి చేయడంలో, ప్రజారాజ్యాధికార అంగాల (జనతన సర్కార్ల) ఏర్పాటులో కీలకమైన పాత్ర పోషించారు. ఈ మొత్తం కృషిలో సైద్ధాంతిక, రాజకీయ, మిలిటరీ, నిర్మాణ రంగాల్లో గొప్పగా కృషి చేసారు. 1985, 1991లో పార్టీలో తలెత్తిన 'అతివాద', మితవాద పంథాలను ఓడించడంలో, 2001, 2007 కాంగ్రెస్ ల్లో ముందుకు వచ్చిన అతివాద పంథాలను ఓడించడంలో ముందున్నారు. 2016లో 'చైనా సోషల్ సామ్రాజ్యవాదం' డాక్యుమెంట్ ను రూపొందించడంలో, 2021లో 'భారతదేశంలో ఉత్పత్తి సంబంధాల్లో మార్పులు-మన రాజకీయ కార్యక్రమం' డాక్యుమెంట్ రూపకల్పనలో కీలకపాత్ర పోషించారు. 2001 నుండి 2025 వరకు కేంద్రకమిటీ రూపొందించిన అన్ని డాక్యుమెంట్ల, పాలసీ పేపర్లన్నింటిలో కీలకపాత్ర పోషించి భారత విప్లవోద్యమానికి సైద్ధాంతిక, రాజకీయ నాయకత్వాన్ని అందించారు. దారగడ్డ ఆంబుష్ నుండి మొదలుకొని ముకరం ఆంబుష్ (2010) వరకు అనేక సైనిక చర్యల (ఆంబుష్ లు, రెయిడ్లు) పథక రచనలో (ప్లానింగ్), బలగాల మోటివేషన్ లో అగ్రగామి పాత్ర పోషించారు. కొన్ని చర్యల్లో ప్రత్యక్షంగా కమాండర్ గా వ్యవహరించారు. పీ.ఎల్.జీ.ఏ.ను సుశిక్షితమైన ప్రజా సైన్యంగా తీర్చిదిద్దడానికి అవామీ జంగ్ పత్రికకు ప్రధాన సంపాదకుడిగానే కాకుండా, అనేక మిలిటరీ శిక్షణా శిబిరాలను నడిపారు. ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పార్టీ సిద్ధాంత పత్రిక 'పీపుల్స్ వార్' కు ప్రధాన సంపాదకుడిగా ఉంటూ సమర్థవంతంగా నడిపారు.

కామ్రేడ్ వివేక్ (ప్రయాగ్ మాంఝి): కేంద్రకమిటీ సభ్యుడు. ఆయన వయసు 66

సంవత్సరాలు. ఝార?ండ్ రాష్ట్రం, బొకారో జిల్లాలోని ముండాటోలీ-సోసో గ్రామాల సమీపంలో ఏప్రిల్ 21, 2025న జరిగిన చుట్టివేత దాడిలో కేంద్రకమిటీ సభ్యుడు కామ్రేడ్ వివేక్ సహా 8 మంది కామ్రేడ్స్ అమరులయ్యారు. ఆయన 13, 14 సంవత్సరాల వయసులోనే కామ్రేడ్ కన్హయ్ చటర్జీ సంబంధాల్లోకి వచ్చారు. 70ల చివర్లో ఆయన విప్లవోద్యమంలో పూర్తికాలం కార్యకర్తగా అడుగుపెట్టారు. ఆ తర్వాత ఆయన కామ్రేడ్స్ కన్హయ్ చటర్జీ (కేసీ), బరుణ్ దా, కిషన్ దాల నాయకత్వంలో పనిచేస్తూ పార్టీ సభ్యుడిగా, దళ కమాండర్ గా, సబ్ జోన్, జోన్ (జిల్లా), స్పెషల్ ఏరియా స్థాయి నాయకత్వ కామ్రేడ్ గా ఎదిగాడు. గయ-హజారిబాగ్ ప్రాంత విప్లవోద్యమం నిర్మాణంలో, తదనంతరం బిహార్-ఝార?ండ్ స్పెషల్ ఏరియా విప్లవోద్యమ నిర్మాణంలో ముఖ్యమైన పాత్ర పోషించారు. 2009లో బిహార్-ఝార?ండ్ స్పెషల్ ఏరియా కార్యదర్శి బాధ్యతలు చేపట్టారు. ఆయన కొంతకాలం తూర్పు బిహార్-ఈశాన్య ఝార?ండ్ స్పెషల్ ఏరియా కమిటీ కార్యదర్శిగా పనిచేసారు.కామ్రేడ్ వివేక్ 2007లో జరిగిన ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్ నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. విప్లవ ప్రజాసంఘాలను, విప్లవ ప్రజా కమిటీ (ఆర్.పీ.సీ.)లను, ప్రజాపోరాటాలను-వర్గపోరాటాన్ని అభివృద్ధి చేయడంలో చొరవగా కృషి చేసారు.విప్లవ ప్రతిఘాతక సేంద్ర, నాగరిక్ సురక్షా సమితి వంటి శ్వేత మిలిషియాలను తిప్పికొట్టడానికి ప్రజలను, ప్రజామిలిషియాను సమీకరించారు. 2012 నుంచి విప్లవోద్యమం గడ్డుస్థితిని ఎదుర్కొన్నప్పటికీ, ఆ తర్వాత 2018 నుంచి తాత్కాలిక వెనకంజ స్థితిలో కొనసాగుతున్నప్పటికీ ఆ ప్రతికూల పరిస్థితుల్లో సైతం కామ్రేడ్ వివేక్ గుండె నిబ్బరంతో దృఢ సంకల్పంతో పనిచేసారు. పార్టీని, పీ.ఎల్.జీ.ఏ.ను, ఐక్యసంఘటనను, విప్లవోద్యమాన్ని కాపాడడానికి కృషి చేసారు.

కామ్రేడ్ చలపతి (రామచంద్ర రెడ్డి) : కేంద్రకమిటీ సభ్యుడు. ఆయన వయసు 62

సంవత్సరాలు. జనవరి 20 నాడు ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలోని గరియబంద్ జిల్లాలోని కుల్హాడిఘాట్-బాలుడిగ్గీ అటవీ ప్రాంతంలో జరిగిన చుట్టివేత దాడిలో ఆయన అమరుడయ్యారు. 1985 నుండి శ్రీకాకుళం జిల్లాలో విప్లవ కార్యకలాపాల్లో పాల్గొనడం ప్రారంభించారు. 1987లో ఉద్యోగం వదిలిపెట్టి పూర్తికాలం కార్యకర్తగా పార్టీలో చేరి అజ్ఞాతవాసంలోకి వెళ్లారు. ఆయన మొదట ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లాలో, ఆ తర్వాత ఆంధ్ర - ఒడిశా సరిహద్దు ప్రాంతంలోని ఈస్ట్ డివిజన్ లో, శ్రీకాకుళం-కొరాపుట్ డివిజన్ లో పనిచేసారు. పార్టీ సభ్యుడి నుండి మొదలుకొని దళ కమాండర్ గా, జిల్లాకమిటీ సభ్యునిగా, ఆ జోన్ ఎస్ఎంసీ ఇంచార్జిగా, ఒడిశా రాష్ట్రకమిటీ కార్యదర్శిగా, సీసీ, సీఎంసీ సభ్యునిగా అంచెలంచెలుగా ఎదిగి విప్లవోద్యమానికి నాయకత్వం వహించారు. పీడిత ప్రజల, కాడర్ల అభిమానాన్ని చూరగొన్నారు. కామ్రేడ్ చలపతి ప్రజా ఉద్యమాల-వర్గపోరాటాల నిర్మాణంలో, గెరిల్లాయుద్ధ నిర్మాణం-అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర నిర్వహించారు. ఆయన తూర్పు గోదావరి- విశాఖపట్నం డివిజన్ లో అటవీ భూముల ఆక్రమణ, కాఫీ ప్లాంటేషన్ల ఆక్రమణ పోరాటాలకు, బాక్సైట్ గనుల తవ్వకానికి వ్యతిరేకంగా జరిగే పోరాటానికి నాయకత్వాన్ని అందించారు. ఆయన అనేక ఆంబుష్ లకు, రెయిడ్లకు కమాండర్ గా వ్యవహరించి వాటిని సఫలం చేసారు. కామ్రేడ్ చలపతి చాలాకాలంగా తీవ్రమైన మోకాళ్ల నొప్పితో, నడుం నొప్పితో, బీపీతో బాధపడుతుండినారు. నడవలేని స్థితిలో కూడా దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడం కోసం తన బాధ్యతలను తుదిశ్వాస వరకు అంకిత భావంతో నిర్వహించారు.

కామ్రేడ్ ఉదయ్ (గాజర్ల రవీందర్) కేంద్రకమిటీ సభ్యుడు. ఆయన వయసు 56

సంవత్సరాలు. ఈ సంవత్సరం జూన్ 18 నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారెడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన చుట్టివేత దాడిలో అమరుడయ్యారు. 1982లో రాడికల్ విద్యార్థి సంఘంలో పనిచేయడం ద్వారా విప్లవోద్యమంలోకి వచ్చారు. 1984లో ప్రొఫెషనల్ రెవెల్యూషనరీ (పీఆర్)గా మారి వరంగల్ లోని మట్టెవాడ ప్రాంతంలో పనిచేసారు. 1991 డిసెంబర్ లో నార్త్ తెలంగాణ ఫారెస్టు డివిజన్ (ఎన్.టీ.ఎఫ్.డీ.)లోని ఏటూరు నాగారం దళంలోకి సభ్యుడిగా పంపబడ్డారు. 1992 మధ్యలో ఏసీఎం గా ప్రమోట్ అయ్యారు. 1993లో మణుగూరు దళానికి డిప్యూటీ కమాండర్ అయ్యారు. 1994లో ఎన్.టీ.ఎఫ్.డీ. సభ్యుడిగా బాధ్యతలు చేపట్టారు. 2000లో జరిగిన ఖమ్మం డివిజన్ కాన్ఫరెన్స్ లో ఆ డివిజన్ కార్యదర్శి బాధ్యతలు చేపట్టారు. 2000 సంవత్సరం చివర్లో జరిగిన ఉత్తరతెలంగాణ కాన్ఫరెన్స్ లో ఎస్.జెడ్.సీ.ఎంగా ఎన్నికయ్యారు. 2004లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో జరిగిన చర్చలకు ఎన్.టీ.ఎస్.జెడ్.సీ. నుండి ప్రాతినిధ్యం వహిస్తూ చర్చల్లో పాల్గొన్నారు. 2007లో జరిగిన ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్ ఎన్.టీ.ఎస్.జెడ్.సీ. నుండి ప్రతినిధిగా హాజరయ్యారు. 2008లో ఉత్తరతెలంగాణ నుండి ఏఓబీకి బదిలీ చేయబడ్డారు. 2016లో ఏఓబీ ఎస్.జెడ్.సీ. కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి అమరుడయ్యే వరకు అదే బాధ్యతల్లో కొనసాగుతూ వచ్చారు. 2017లో కేంద్రకమిటీలోకి కో-ఆప్ట్ చేసుకోబడ్డారు. గత 43 ఏళ్లుగా ఆయన ఉత్తరతెలంగాణ, ఏఓబీ ఉద్యమాల అభివృద్ధి కోసం కృషి చేసారు. వర్గపోరాట, గెరిల్లాయుద్ధ నిర్వహణలో ఆయన అపారమైన అనుభవాన్ని సంపాదించారు.

కామ్రేడ్ శర్మ (జగ్జీత్ సింగ్ సోహల్) : భారత విప్లవోద్యమ వెటరన్ నాయకుడు కామ్రేడ్ జగ్జీత్

సింగ్ సోహల్ (కామ్రేడ్ శర్మ) అక్టోబర్ 20, 2024 నాడు తన 96వ యేట అనారోగ్యంతో కన్నుమూసారు. దాదాపు ఏడు దశాబ్దాల పాటు ఆయన భారత కమ్యూనిస్టు ఉద్యమానికి అపారమైన సేవలందించారు. 1970లో జరిగిన పార్టీ 8వ కాంగ్రెస్ లో పంజాబ్ నుండి జగ్జీత్ సింగ్ కేంద్రకమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 1972లో కామ్రేడ్ చారుమజుందార్ అమరుడైన తర్వాత పార్టీలో తలెత్తిన మితవాద, 'అతివాద' పంథాల వల్ల పార్టీ చీలికల పాలయింది. ఈ స్థితిలో పార్టీని సరైన విప్లవ పంథాలో నడపడానికి 1974 జనవరిలో కామ్రేడ్ శర్మ నాయకత్వంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పడింది. అయితే భారత విప్లవానికి సరైన ఎత్తుగడలను రూపొందించడంలో విభేదాలు తలెత్తడంతో 1977 మే నుండి అది పనిచేయకుండా పోయింది. అయినప్పటికీ అప్పటినుండి అమరుడయ్యేంత వరకు ఆయన పంజాబ్ రాష్ట్రంలో మనపార్టీ కార్యకలపాల్లో పాల్గొంటూ వచ్చారు. ఆ రాష్ట్ర పార్టీ కమిటీకి ఆయన కొంతకాలం కార్యదర్శిగా పనిచేసారు. అమరుడయ్యే వరకు ఆయన రాష్ట్ర కమిటీ స్థాయి కామ్రేడ్ గా విప్లవోద్యమంలో పని చేసారు.

కామ్రేడ్ గౌతం (టెంతు లక్ష్మీనరసింహాచలం) : రాష్ట్రకమిటీ స్థాయి కామ్రేడ్. సెంట్రల్ రీజినల్

పొలిటికల్ స్కూల్ (రీపోస్) బాధ్యుడు. ఆయన వయసు 66 సంవత్సరాలు. ఈ సంవత్సరం జూన్ 3-8 వరకు నేషనల్ పార్క్ ఏరియాలో జరిగిన చుట్టివేత దాడిలో ఆయన జూన్ 5 నాడు అమరుడయ్యారు. 1980లో విజయవాడలో ఆయుర్వేద మెడికల్ కాలేజీలో చదువుతూ ఆర్.ఎస్.యూ.లో చేరారు. 1981లో పూర్తికాలం కార్యకర్తగా విప్లవోద్యమంలో భాగమయ్యారు. మొదట కృష్ణా, గుంటూరు జిల్లాల్లో విప్లవోద్యమ నిర్మాణానికి కృషి చేసారు. ఆ తర్వాత దక్షిణ కోస్తా ప్రాంతంలో విప్లవోద్యమ నిర్మాణానికి కృషి చేసారు. నల్లమల అటవీ ప్రాంతంలో కొంతకాలం పనిచేసారు. 1997లో రాష్ట్రకమిటీ సభ్యుడిగా ఎదిగారు. 2001లో ఏఓబీ స్పెషల్ జోన్ ఏర్పడ్డపుడు పార్టీ ఆయనను అక్కడికి బదిలీచేసింది. అక్కడ ఆయన సెక్రటేరియట్ సభ్యుడిగా, తదనంతరం ఆ కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు.

# అమరవీరుల సంస్మరణ వారాన్ని పోరాటోత్తేజంతో పాటించండి

**మొదటి పేజీ తరువాయి...**ఏఓబీ ఉద్యమాభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషించారు. 2009 నుండి అమరుడయ్యే వరకు ఆయన క్రాంతి పత్రికా సంపాదకుడిగా, రాజకీయ గురువుగా (పొలిటికల్ టీచర్) పనిచేసారు. ఏఓబీ ఉద్యమాభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషించారు. ఉద్యమావసరాల రీత్యా ఆయనను పార్టీ సెంట్రల్ రీజియన్ విద్యా విభాగానికి బాధ్యునిగా బదిలీ చేసింది. గత 16 సంవత్సరాలుగా ఆయన రీపోస్ టీచర్ గా తెలంగాణ, ఏఓబీ, డీకేలోని అనేకమంది ఎస్.జెడ్.సీ. ఎంలకు, డీవీసీ / సీవైపీసీఎంలకు రాజకీయ తరగతులు చెప్పారు. అవి ఆయా కామ్రేడ్స్ ఎదుగుదలకు ఉపయోగపడ్డాయి.

**కామ్రేడ్ మధు (సజ్జా వెంకట నాగేశ్వరరావు) : రాష్ట్రకమిటీ స్థాయి కామ్రేడ్.**

కేంద్రకమిటీ/కేంద్ర సైనిక కమిషన్ స్టాఫ్ సభ్యుడు. అవామీజంగ్ పత్రికా సంపాదకుడు. ఆయన వయసు 60 సంవత్సరాలు. మే 21 నాడు మాడ్ డివిజన్ లోని గుండెకోట్ అడవుల్లో జరిగిన చుట్టివేత దాడిలో మన పార్టీ ప్రధాన కార్యదర్శి బీఆర్ తో పాటు అమరుడయ్యారు. 1981 నుండి విప్లవ కార్యకలాపాల్లో పాల్గొన్నారు. 1983-84లో వృత్తి విప్లవకారుడిగా మారారు. అప్పటినుండి 1987 వరకు గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో విప్లవోద్యమ నిర్మాణానికి కృషిచేసారు. ఆ జిల్లాల్లోని వేర్వేరు దళాల్లో పనిచేసారు. 1998లో అవామీ జంగ్ పత్రిక స్టాఫ్ గా బాధ్యతలు చేపట్టారు. తదనంతర కాలంలో ఆ పత్రిక సంపాదకవర్గ సభ్యుడయ్యారు. 1998 నుండి 2025 వరకు అవామీ జంగ్ పత్రిక సంపాదకుడిగా, సీసీ/సీఎంసీ స్టాఫ్ గా సమర్థవంతంగా, విశ్వసనీయుడిగా పనిచేసారు. 27 సంవత్సరాల పాటు కామ్రేడ్ బసవరాజు, మధులు కలిసి సీసీ/సీఎంసీకి సంబంధించిన అనేక పనుల్ని సమర్థవంతంగా నిర్వహించారు. ఆయన అలుపెరగకుండా అనేక గంటలపాటు కంప్యూటర్ పనులు చేసేవారు. ఆయన మిలిటరీ విషయాలతో పాటు ఆర్థిక, రాజకీయ, సాంకేతిక విషయాలను విస్తృతంగా అధ్యయనం చేసారు. ఆయన విస్తృత అధ్యయనం, అలుపెరగని పనిశైలి ఆయన బాధ్యతల నిర్వహణకు, ఎంతగానో ఉపయోగపడింది. కేంద్రకమిటీ, కేంద్ర సైనిక కమిషన్ సకాలంలో సర్క్యులర్లు, సందేశాలు వగైరా తీసుకరావడానికి సీసీ, సీఎంసీ సభ్యులతో కలిసి ఆయన చేసిన టీమ్ వర్క్ మనందరికీ ఎంతో ఆదర్శం, అనుసరణీయం.

**కామ్రేడ్ రూపేష్ (శ్యాం రావు మడావి) : డీకే ఎస్.జెడ్.సీ. ఎం. ఆయన వయసు 38**

సంవత్సరాలు. సెప్టెంబర్ 26 నాడు మాడ్ ప్రాంతంలోని కాకూర్ అటవీ ప్రాంతంలో జరిగిన చుట్టివేత దాడిలో ఆయన అమరుడైనారు. కగార్ యుద్ధంలో దండకారణ్యంలో అమరుడైన తొలి ఎస్.జెడ్.సీ.ఎం కామ్రేడ్ రూపేష్. కామ్రేడ్ రూపేష్ 16 ఏళ్ల వయసులో 2002లో పీ.ఎల్.జీ.ఏ.లో భర్తీ అయ్యారు. ఆయన విప్లవోద్యమంలో చేరిన ప్రారంభంలో గడ్చిరోలీ జిల్లా, అహెరీ ప్రాంతంలో పనిచేసారు. అక్కడ మూడు సంవత్సరాలు పనిచేసారు. 2007 మార్చి నుండి 2008 మార్చి వరకు సీసీ కామ్రేడ్ గార్డ్స్ దళానికి కమాండర్ గా పనిచేసారు. 2008 మార్చిలో ఆయన కంపెనీ-4కు బదిలీ అయ్యారు. 2009లో అక్కడ సీవైపీసీ సభ్యుడిగా ప్రమోట్ అయ్యారు. 2010లో నూతనంగా ఏర్పడిన కంపెనీ-10కి కమాండర్ అయ్యారు. అప్పటినుండి 2020 వరకు ఆ బాధ్యతల్లో వుంటూ 2014లో కంపెనీ పార్టీ కమిటీ కార్యదర్శిగా కూడా బాధ్యతలు చేపట్టారు. 2020 సెప్టెంబర్ లో జరిగిన డీకే ప్లీనంలో ఆయన ఎస్.జెడ్.సీ. సభ్యునిగా ఎన్నికయ్యారు. గడ్చిరోలీ జిల్లాలో, ఆయన అనేక గెరిల్లాయుద్ధ చర్యల్లో పాల్గొన్నారు, కొన్నింటికి కమాండర్ గా వ్యవహరించారు. గడ్చిరోలీ జిల్లాలో విప్లవోద్యమం తీవ్రమైన ప్రతికూలతలు ఎదుర్కొంటున్నప్పటికీ వాటిని అధిగమించడానికి ఆయన నిరంతరం రాజకీయ, నిర్మాణ, సైనిక కృషి కొనసాగిస్తూ వచ్చారు.

**కామ్రేడ్ నీతి (పొట్టెం కోపె) : డీకే ఎస్.జెడ్.సీ. ఎం. ఆమె వయసు 46 సంవత్సరాలు.**

2024, అక్టోబర్ 4 నాడు నారాయణపుర్, దంతెవాడ జిల్లాల సరిహద్దు ప్రాంతమైన గవాడీ-తుల్ తులీ అటవీ ప్రాంతంలో జరిగిన చుట్టివేత దాడిలో అమరురాలైంది. ఆమె 1996లో గెరిల్లా దళంలోకి పూర్తికాలం కార్యకర్తగా భర్తీ అయ్యారు. దానికి ముందు గ్రామంలో క్రాంతికారీ ఆదివాసీ మహిళా సంగఠన్ (కేఏఎంఎస్)లో పనిచేసారు. దళంలో భర్తీ అయిన తర్వాత కొద్దికాలం పాటు పశ్చిమ బస్తర్ లో పనిచేసి, ఆ తర్వాత ఉత్తర బస్తర్ లోని కొండగావ్ దళానికి బదిలీ అయ్యారు. అక్కడ ఆమె ఏసీ సభ్యురాలిగా ఎదిగారు. ఆ తర్వాత డీవీసీఎంగా ఎదిగారు. 2017 చివర్లో ఆమె తూర్పు బస్తర్ డివిజన్ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 2020 సెప్టెంబర్ లో జరిగిన ప్లీనంలో ఎస్.జెడ్.సీ. ఆల్టర్నేటివ్ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. 2024 సెప్టెంబర్ లో ఆమెను పూర్తికాలం ఎస్.జెడ్.సీ. ఎంగా కమిటీలోకి తీసుకోవడం జరిగింది. ఆమె తూర్పు బస్తర్, ఉత్తర బస్తర్ ప్రాంతంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో పనిచేసారు లేదా అన్ని ప్రాంతాలతో ఆమెకు పరిచయం ఉంది. ఆ రెండు డివిజన్ల విప్లవోద్యమ అభివృద్ధిలో ఆమె పాత్ర విడదీయలేనిది. అక్కడ జరిగిన ప్రజాపోరాటాలన్నింటిలో ఆమె భాగస్వామ్యం ఉంది, ఆమె వాటికి ఆయా స్థాయిల్లో నాయకత్వాన్ని అందించారు.

**కామ్రేడ్ కార్తీక్ (పృథ్వీ మోహన్ రావు): ఒడిశా రాష్ట్రకమిటీ సభ్యుడు. ఆయన వయసు 65**

సంవత్సరాలు. 2024 డిసెంబర్ 10-13 మధ్య మాడ్ డివిజన్ ఇంద్రావతి ఏరియాలోని కుమ్మం అటవీ ప్రాంతంలో జరిగిన చుట్టివేత దాడిలో శత్రువు ఆయనను, ఆయన సహాయకురాలు (గార్డ్) కామ్రేడ్ రమీలాను పట్టుకుని పట్టుకుని హత్య చేసాడు. 1981-82లో పార్టీలో పూర్తికాలం కార్యకర్తగా భర్తీ అయ్యారు. కామ్రేడ్ కార్తీక్ కోస్తా ఆంధ్రప్రదేశ్ లో పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పనిచేసారు. 1986లో ఆయనకు వివాహం జరిగింది. కార్తీక్ జంటను పార్టీ కేంద్రకమిటీ రహస్య యంత్రాంగంలోకి తీసుకుంది. 1996లో దండకారణ్యంలో కంప్యూటర్, బేబీ ఆఫ్ సెట్ మిషన్ తో ప్రింటింగ్ ప్రెస్ ను స్థాపించడం ద్వారా దండకారణ్య ప్రెస్ రంగాన్ని అభివృద్ధి చేయడంలో కామ్రేడ్ కార్తీక్ ముఖ్యపాత్ర పోషించారు. తరువాత దస్రు పేరుతో ఉత్తర బస్తర్ డివిజనల్ కమిటీకి బదిలీ అయ్యారు. 2000 సంవత్సరంలో డీకే ఎస్. జడ్.సీ. సభ్యునిగా ప్రమోట్ అయ్యారు. 2004 నుంచి 2006 దాక దర్భ డివిజన్ ను గైడ్ చేసారు. ఎస్. జడ్.సీ. సెక్రటేరియట్ సభ్యునిగా, జోన్ మోపోస్-సుకోమా బాధ్యతలు చేపట్టారు. రాజకీయంగా, సైనికంగా, నిర్మాణపరంగా పార్టీ అప్పగించిన పలు బాధ్యతలు నిర్వహిస్తూ డీకే ఉద్యమాభివృద్ధికి ఎంతగానో శ్రమించారు. 2007 జులై-అగస్టు నుంచి కామ్రేడ్ దస్రు ఒడిశా రాష్ట్రంలోకి ఉద్యమాన్ని విస్తరింపచేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించారు. కార్తీక్ పేరుతో ధంతరి-గరియాబంద్ వైపు బదిలీ అయ్యారు. అక్కడ మొదట ఒక పీఎల్, ఆ తరువాత డీవీసీ ఏర్పడింది. ఆయనకు పార్టీ డీవీసీ కార్యదర్శి బాధ్యతలు ఇచ్చింది. 2015 వరకు ఆయన ఆ బాధ్యత నిర్వహించారు. సీతానది-ఉదంతి-సోనాబేడ ప్రాంతాల్లో ప్రజలను సంఘటితం చేసారు. అటవీ ఉత్పత్తుల రేట్ల పెంపు, తునికి ఆకుల రేట్ల పెంపు, మూడు అభయారణ్యాల (సోనాబేడ, ఉదంతి, సీతానది) పథకాలకు వ్యతిరేకంగా, తదితర సమస్యలు తీసుకుని ప్రజా పోరాటాలు నడిపారు. ఆదివాసులకు అటవీ భూములను నరికి సాగు చేసుకునే హక్కు కోసం పోరాటాలకు నాయకత్వం వహించారు. ఇలా కామ్రేడ్ కార్తీక్ ప్రజా నాయకుడిగా ఎదిగారు. శత్రు నిర్బంధాన్ని నిబ్బరంగా ఎదుర్కొంటూ లొంగుబాట్లను అసహ్యించుకుంటూ అమరుల త్యాగాలను ఎత్తిపడుతూ ఉద్యమానికి స్థిరంగా నాయకత్వం అందించారు.

2010లో విస్తరణ కర్తవ్యాలతో డీకే నుండి సుమారు రెండు కంపెనీల బలగాలు ఒడిశా ప్రాంతంలోకి వెళ్లాయి. ఉద్యమం క్రమంగా మూడు డివిజన్ లుగా బలపడింది. 2011 డిసెంబరులో ఛత్తీస్ గఢ్-ఒడిశా బార్డర్ (సీఓబీ) రాష్ట్ర కమిటీ ఏర్పడింది కామ్రేడ్ కార్తీక్ దీనిలో భాగమయ్యారు. 2013లో ఒడిశా ఎస్ఓసీ, సీఓబీ విలీనమయ్యాయి. 2015లో ఒడిశా రాష్ట్ర మహాసభ జరిగింది. ఆ తర్వాత రాష్ట్రకమిటీ సభ్యుడిగా కామ్రేడ్ కార్తీక్ పశ్చిమ సబ్ జోన్ బ్యూరో బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధిగా చక్ర బిసోయి (బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాటుదారుని పేరు) పేరుతో బాధ్యతలు స్వీకరించారు. కామ్రేడ్ కార్తీక్ గెరిల్లా యుద్ధాన్ని అభివృద్ధి చేయడంలో మంచి ఫైటర్ గా వుంటూ, ముందుండి సాహసికంగా నాయకత్వం వహించారు. రిచ్ గామ్ ఆంబుష్ లో పాల్గొన్నారు. సన్ బయల్, శిల్పిగాట్ ఆంబుష్ లకు నాయకత్వం వహించారు. అంతేకాక ఆయన అనేక ఎదురుకాల్పుల్లో శత్రువును ఎదిరించడంలో కామ్రేడ్స్ తో కలిసి దృఢంగా నిలబడ్డారు. కామ్రేడ్ కార్తీక్ 2023 అక్టోబర్ వరకు ఒడిశా రాష్ట్రకమిటీ సభ్యునిగా కొనసాగారు. వయసు పైబడడంతో ఆయన క్రమంగా అల్జీమర్స్ వ్యాధితో బాధపడుతూ వచ్చారు. దీంతో 2023 అక్టోబర్ తర్వాత ఆయన క్రియాశీలంగా రాజకీయ, నిర్మాణ కృషి నిర్వహించలేని స్థితి ఏర్పడింది.

**కామ్రేడ్ చైతే (గుముడవెల్లి రేణుక): డీకేఎస్. జెడ్. సీ.ఎం. ఆమె వయసు 55 సంవత్సరాలు.**

2025, మార్చి 31 నాడు మాడ్ డివిజన్, ఇంద్రావతి ఏరియా బేల్ నార్ గ్రామంలో సివిల్ లో నిరాయుధంగా ఉన్న ఆమెను ఛత్తీస్ గఢ్ పోలీసు బలగాలు సజీవంగా పట్టుకుని చిత్రహింసలు పెట్టి హత్యచేసాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి పట్టణంలో 1992లో ఆమె ఎల్.ఎల్.బీ. చదువుతున్న సమయంలో ఆమెకు విప్లవోద్యమంతో పరిచయమైంది. 1996లో పూర్తికాలం పార్టీ కార్యకర్తగా చేరారు. ప్రారంభంలో తిరుపతి పట్టణంలో మహిళా ఉద్యమ నిర్మాణంలో పనిచేసారు. ఈ క్రమంలో మహిళామార్గం పత్రిక ఎడిటోరియల్ బోర్డు సభ్యురాలిగా పత్రికను క్రమం తప్పకుండా ప్రచురించడంలో ముఖ్యమైన బాధ్యత పోషించారు. ఆ తర్వాత ఆమె విశాఖపట్నంలో లాయర్ గా ప్రాక్టీస్ కొనసాగిస్తూనే మహిళా సంఘంలో క్రియాశీలంగా పనిచేసారు. 2001 నుండి విశాఖ నగర కమిటీ సభ్యురాలిగా వుంటూ మహిళా ఉద్యమ బాధ్యతలు నిర్వహించారు. 2003లో ఏఓబీ ఉద్యమంలో భాగమయ్యారు. అక్కడ ఆమె తూర్పు గోదావరి, శ్రీకాకుళం, బాసధార డివిజన్లలో పనిచేసారు. 2006లో పార్టీ ఆమెను 'క్రాంతి' పత్రిక సంపాదక వర్గంలోకి తీసుకుంది. దాంతో ఆమె కార్యరంగం ఏఓబీ నుంచి దండకారణ్యానికి మారింది. 2006 నుండి 2012 వరకు ఆమె క్రాంతి పత్రిక సంపాదక మండలి సభ్యురాలిగా సమర్థవంతంగా పనిచేసారు. 2014 నుండి దండకారణ్య స్పెషల్ జోన్ అధికార పత్రిక 'ప్రభాత్' సంపాదక వర్గంలో భాగమయ్యారు. పట్టుదలగా కృషి చేసి హిందీ భాషపై పట్టు సంపాదించారు. తర్వాత పత్రిక సంపాదకురాలిగా ప్రధాన బాధ్యత వహిస్తూ పత్రికను తీసుకొచ్చారు. దండకారణ్య విప్లవోద్యమ నిర్మూలన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగించిన/కొనసాగిస్తున్న సల్వాజుడుం నుండి కగార్ యుద్ధం వరకు అనేక విప్లవ ప్రతిఘాతక సైనిక ఆపరేషన్ల హత్యకాండను బహిర్గత పరుస్తూ, కరపత్రాల్ని, పుస్తకాల్ని రాసి ప్రచురించారు. నారాయణపట్నా భూపోరాటంపై పుస్తకం రాసారు. 'మిడ్కో' కలం పేరుతో ఆమె అనేక కథలు రాసారు. 2020 సెప్టెంబర్ లో జరిగిన దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్లీనంలో ఎస్. జెడ్.సీ. సభ్యురాలిగా ఎన్నికయ్యారు. అదే సమయంలో మహిళా సబ్ కమిటీ సభ్యురాలిగా కూడా బాధ్యతలు చేపట్టారు.

**కామ్రేడ్ గుడ్డు (నూపో సన్ను) : ఒడిశా రాష్ట్రకమిటీ సభ్యుడు. ఆయన వయసు 43**

సంవత్సరాలు. ఆయన ఈ సంవత్సరం గరియబంద్ జిల్లా, కుల్హాడిఘాట్ - బాలుడిగ్గీ అటవీ ప్రాంతంలో జనవరి 19 నుండి 22 వరకు జరిగిన చుట్టివేత దాడిలో అమరుడయ్యారు. ఆయన 2000 సంవత్సరంలో విప్లవోద్యమంలో పూర్తికాలం కార్యకర్తగా చేరారు. మొదట కొద్దిరోజులు దక్షిణ బస్తర్ డివిజన్ లోని జేగురుగుండ ఏరియాలో పనిచేసారు. ఆ తర్వాత ఏరియా, డివిజనల్ చేతనా నాట్యమంచ్ కళా బృందంలో పనిచేసారు. ఆ తర్వాత డీవీసీఎంగా ప్రమోట్ అయ్యారు. 2010లో డీకే నుండి దాదాపు రెండు కంపెనీల బలగాలు ఒడిశాకు విస్తరణకు వెళ్లినపుడు అందులో భాగంగా ఒడిశాకు వెళ్లి నువాపాడ ప్రాంతంలో పనిచేసారు. 2017లో ఎస్.జెడ్.సీ.లోకి కో-ఆప్ట్ అయ్యారు. 2010 నుండి 2025 వరకు మైన్పూర్-నువాపాడ (ధంతరి-గరియాబంద్-నువాపాడ) డివిజన్ లో విప్లవోద్యమ అభివృద్ధికి తీవ్రమైన కృషి చేసారు.

**కామ్రేడ్ సత్యం (సత్యం గావే) : ఒడిశా రాష్ట్రకమిటీ సభ్యుడు. ఆయన వయసు 42**

సంవత్సరాలు. ఆయన ఈ సంవత్సరం జనవరిలో జరిగిన కుల్హాడిఘాట్-బాలుడిగ్గీ చుట్టివేత దాడిలో అమరుడయ్యారు. ఆయన 2001లో విప్లవోద్యమంలో పూర్తికాలం కార్యకర్తగా చేరారు. మొదట కొంతకాలం ఉత్తర బస్తర్ డివిజన్ లోని పర్తాపూర్, రావుఘాట్ ఏరియాల్లో పనిచేసారు. 2007లో మైన్పూర్-సోనబేడా ప్రాంతానికి విప్లవోద్యమాన్ని విస్తరించే కర్తవ్యాన్ని పార్టీ చేపట్టినపుడు ఆ కర్తవ్య సాధనకోసం వెళ్లిన మొదటి బ్యాచ్ లో కామ్రేడ్ సత్యం ఏసీఎంగా వెళ్లారు. 2007 ఎండాకాలంలో అరెస్టయి 3 సంవత్సరాలు జైలులో బందించబడ్డారు. జైలు నుండి విడుదలైన వెంటనే తిరిగి మైన్పూర్ -సోనబేడా ప్రాంతానికి వెళ్లి ఆ ప్రాంతంలో విప్లవోద్యమ నిర్మాణానికి అహర్నిశలు కృషిచేసారు. ఆ ప్రాంతంలో ప్రజలను కూడగట్టి అభయారణ్యాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించారు. ప్రజలను స్థానిక నిర్మాణాల్లో సంఘటితం చేసారు. ఆ ప్రాంత ప్రజల అభిమానం చూరగొన్న నాయకుడుగా ఎదిగారు. ఈ క్రమంలో డీవీసీఎంగా ఎదిగారు. 2021 ఆగస్టులో జరిగిన ఒడిశా రాష్ట్ర ప్లీనంలో రాష్ట్రకమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. అప్పటినుండి ఆయన పశ్చిమ సబ్ జోనల్ కమాండ్ ఇంచార్జిగా, ఒడిశా రాష్ట్ర మిలిటరీ కమిషన్ సభ్యుడుగా పనిచేస్తూ వచ్చారు.

**కామ్రేడ్ అలోక్ (బావురి బంధు సేరి) : ఒడిశా రాష్ట్రకమిటీ సభ్యుడు. ఆయన వయసు 38**

సంవత్సరాలు. ఈ సంవత్సరం జనవరిలో జరిగిన కుల్హాడిఘాట్-బాలుడిగ్గీ చుట్టివేతలో అమరుడయ్యారు. 2000 సంవత్సరం నుండి అమరుడు కామ్రేడ్ బరుణ్ దాద ఒడిశాలో ప్రారంభించిన విప్లవ నిర్మాణ కృషిలో భాగంగా ముందుకు వచ్చిన విప్లవకారుల్లో కామ్రేడ్ అలోక్ ఒకరు. ఆయన 2005లో విప్లవోద్యమంలోకి పూర్తికాలం కార్యకర్తగా వచ్చారు. తదనంతరం కొంతకాలం బర్ గఢ్-బొలంగిర్ ప్రాంతంలో పనిచేసారు. ఆ తర్వాత బాసధార- ఘుంసరా-నాగావళి డివిజన్ లో పని చేస్తూ వచ్చారు. అక్కడే ఆయన ఏసీఎంగా, దళ కమాండర్ గా, డీవీసీఎంగా అభివృద్ధి అవుతూ, ఆ డివిజన్ ఉద్యమాభివృద్ధి కోసం కృషి చేసారు. ఒడిశా రాష్ట్రకమిటీ కార్యదర్శిగా వుండిన సవ్యసాచి పండా పార్టీలో విచ్ఛిన్నకర, ముఠాకోరు చర్యలకు పాల్పడ్డపుడు స్థానికతత్వానికి గురికాకుండా వాటిని వ్యతిరేకించి విప్లవోద్యమంలో దృఢంగా నిలబడ్డారు. 2021 ఆగస్టులో జరిగిన రాష్ట్ర ప్లీనంలో ఆల్టర్నేటివ్ రాష్ట్రకమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఒడియా భాషలో పార్టీ పత్రికను నడపడానికి తీవ్రంగా కృషిచేసారు.

**కామ్రేడ్ పాపన్న (కుర్సం మంగు) : తెలంగాణ రాష్ట్రకమిటీ సభ్యుడు. ఆయన వయసు 41**

సంవత్సరాలు. 2024, డిసెంబర్ 1 నాడు అమరుడయ్యారు. తెలంగాణ ములుగు జిల్లాలోని ఏటూరు నాగారం అటవీ ప్రాంతంలో ప్రజల్లో పట్టు సంపాదించుకుని పనిచేస్తున్న మన దళాన్ని అంతమొందించాలనే దుష్ట పథకంతో తెలంగాణ ఎస్ఐబీ-గ్రేహౌండ్స్ బలగాలు కలిసి తమ ఇన్ఫార్మర్ల ద్వారా మన కామ్రేడ్స్ తినే తిండిలో విషం పెట్టి హత్య చేసాయి. 2001లో ఆయన పీ.ఎల్.జీ.ఏ.లో

భర్తీ అయ్యారు. కొద్దికాలం పశ్చిమ్ బస్తర్ డివిజన్ లో పనిచేసిన తర్వాత పార్టీ ఆయనను తెలంగాణకు బదిలీచేసింది. అక్కడ ఆయన మొదట రాష్ట్రకమిటీ ప్రొటెక్షన్ దళంలో పనిచేసారు. కొంతకాలం ప్లాటూన్ కమాండర్ గా కూడా పనిచేసారు. ఆ తర్వాత వరంగల్ ఉద్యమంలో భాగమయ్యారు. తెలంగాణ ఉద్యమాన్ని పెంపొందిస్తూ ఆ క్రమంలో తను ఏసీఎంగా, డీవీసీఎంగా ఎదిగారు. 2023లో రాష్ట్రకమిటీ సభ్యుడయ్యారు.

కామ్రేడ్ మధు (ఏగోలపు మల్లయ్య) : తెలంగాణ రాష్ట్రకమిటీ సభ్యుడు. ఆయన వయసు 47

సంవత్సరాలు. 2024, డిసెంబర్ 1 నాటి విష ప్రయోగపు దాడిలో అమరుడయ్యారు. 1995లో విప్లవోద్యమంలోకి పూర్తికాలం కార్యకర్తగా వచ్చారు. మొదట కరీంనగర్ జిల్లాలోని దళాల్లో పనిచేసారు. కొంతకాలం ఉత్తర తెలంగాణ ప్లాటూన్ లో సభ్యుడిగా వున్నారు. 2000 సంవత్సరం నుండి డీకే ఉద్యమంలో భాగమయ్యారు. డీకేలో మొదట మాడ్ డివిజన్ లోని ప్లాటూన్ లో, ఆ తర్వాత కంపెనీ-1లో పనిచేసారు. ఆ తర్వాత పార్టీ ఆయనను మాన్పూర్ ప్రాంత విస్తరణకు పంపింది. తనతో వున్న సభ్యులతో, కమిటీ సభ్యులతో కలిసి ఆ ప్రాంతంలో డివిజన్ స్థాయి ఉద్యమాన్ని నిర్మించడంలో విశేష కృషి చేసారు. అక్కడ దీర్ఘకాలం పాటు డీవీసీఎంగా పనిచేసారు. పార్టీ మళ్లీ ఆయనను మాడ్ డివిజన్ కు బదిలీ చేసినపుడు ఇంద్రావతి ఏరియాలో ప్రజా నిర్మాణాల సంఘటితీకరణ, పీ.ఎల్.జీ.ఏ. రిక్రూట్ మెంట్ క్యాంపెయిన్ల సఫలతకు పట్టుదలగా కృషిచేసారు. 2022 చివర్లో ఆయనను పార్టీ తెలంగాణ రాష్ట్రానికి బదిలీచేసింది. 2024 నవంబర్ లో ఆయన రాష్ట్రకమిటీ సభ్యుడయ్యారు.

కామ్రేడ్ భాస్కర్ (మైలారపు అడేల్లు) : తెలంగాణ రాష్ట్రకమిటీ సభ్యుడు. వయసు 55

సంవత్సరాలు. ఈ సంవత్సరం జూన్ 3-8 వరకు నేషనల్ పార్క్ ఏరియాలో జరిగిన చుట్టివేత దాడిలో ఆయన జూన్ 6 నాడు అమరుడయ్యారు. 1990లో ఆయన విప్లవోద్యమంలోకి పూర్తికాలం కార్యకర్తగా వచ్చారు. ప్రారంభం నుండి ఇప్పటివరకు 312 దశాబ్దాల పాటు ఆయన ఆదిలాబాద్ జిల్లా విప్లవోద్యమంలోనే పనిచేస్తూ వచ్చారు. ఆ జిల్లా ఉద్యమంలోని ప్రతి మలుపులో ఆయన పాత్ర ఉంది. ఆ జిల్లా ఉద్యమాభివృద్ధితో పాటే తను దళ కమాండర్ గా, ఏసీ కార్యదర్శిగా, డీవీసీ సభ్యుడిగా, డివిజన్ (జిల్లా) కార్యదర్శిగా ఎదుగుతూ వచ్చారు. 2015లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్లీనంలో ఎస్. జెడ్.సీ. సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఆ జిల్లాలో అనేక ప్రజా ఉద్యమాల్ని నిర్మించడంలో డీవీసీఎంగా, ఎస్.జెడ్.సీ. ఎంగా ముఖ్యమైన పాత్ర పోషించారు. ఆ జిల్లాలో జరిగిన అనేక గెరిల్లాయుద్ధ చర్యల్లో పాల్గొన్నారు.

కామ్రేడ్ జగన్ (కాకూరి పండన్న): ఏఓబీ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు. ఆయన వయసు

57 సంవత్సరాలు. ఆయన మే నెల 7 నాడు అల్లూరి సీతారామరాజు జిల్లా, వైరామవరం మండలంలోని దుమ్ముకొండ అటవీ ప్రాంతంలో జరిగిన శతృదాడిలో అమరుడయ్యారు. 1986 సంవత్సరంలో ఆయన విప్లవోద్యమంలోకి పూర్తికాలం కార్యకర్తగా వచ్చారు. మొదట ఆయన తూర్పుగోదావరి-విశాఖపట్నం డివిజన్ లో పనిచేసారు. 1987లో దండకారణ్య ఫారెస్ట్ కమిటీ ఏర్పడి అది ఉద్యమ సమన్వయం కోసం సమన్వయ దళాన్ని ఏర్పాటు చేసింది. కామ్రేడ్ జగన్ 1990లో అందులో సభ్యుడయ్యారు. కొంతకాలం అందులో పనిచేసిన తర్వాత ఆయనను పార్టీ తిరిగి ఏఓబీ ప్రాంతానికి పంపింది. అక్కడ ఆయన ఏసీఎంగా, డీవీసీఎంగా, ఎస్.జెడ్.సీ.ఎంగా అభివృద్ధి అయ్యారు.

కామ్రేడ్ అరుణ (చైతన్య) : ఏఓబీ ఎస్.జెడ్.సీ. సభ్యురాలు. ఆమె వయసు 45 సంవత్సరాలు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో జూన్ 18న జరిగిన శత్రుదాడిలో ఆమె అమరురాలైంది. 1999లో ఆమె విప్లవోద్యమంలోకి పూర్తికాలం కార్యకర్తగా వచ్చారు. మొదట్లో కొంతకాలం దళాల్లో పనిచేసారు. ఆ తర్వాత 2003 నుండి 2006 వరకు ఆ జోన్ విద్యా విభాగంలో పనిచేసారు. తదనంతరం తూర్పుగోదావరి-విశాఖపట్నం డివిజన్ లో పనిచేస్తూ దళ కమాండర్ గా, డీవీసీఎంగా ఎదిగారు. ఆ తర్వాత శ్రీకాకుళం-కొరాపుట్ డివిజన్ లో పనిచేస్తూ నారాయణపట్నా భూ పోరాటానికి నాయకత్వాన్ని అందించే టీములో భాగస్వామిగా పనిచేసారు. ఆమెను పార్టీ మళ్లీ తూర్పుగోదావరి- విశాఖపట్నం డివిజన్ కు బదిలీ చేసింది. ఈ క్రమంలో 2013లో ఎస్.జెడ్.సీ. ఎంగా ప్రమోట్ అయ్యారు. కొరాపుట్ రెయిడ్, 2018లో ఆంధ్రప్రదేశ్ ఎంఎన్ఏ, మాజీ ఎంఎల్ఏ ల కాన్వాయ్ పై చేసిన ఆంబుష్ సహ అనేక ఆంబుష్, రెయిడ్లలో ఆమె పాల్గొన్నారు.

కామ్రేడ్ జయ : బిహార్ -ఝార?ండ్ స్పెషల్ ఏరియా కమిటి సభ్యురాలు. ఆమె వయసు 50 సంవత్సరాలు. 1990ల ప్రారంభంలో ఆమె విప్లవోద్యమంలోకి పూర్తికాలం కార్యకర్తగా వచ్చారు. మొదట గిరిడి జిల్లాలో ఆమె పనిచేసారు. తదనంతరం ఉద్యమావసరాల రీత్యా బిహార్-ఝార?ండ్ స్పెషల్ ఏరియాలోని అనేక జోన్లలో (జిల్లాల్లో) పనిచేసారు. ప్రత్యేకించి మహిళా ఉద్యమాన్ని నిర్మించి, అభివృద్ధి చేయడానికి విశేష కృషి చేసారు. సీపీఐ (మావోయిస్టు) ఏర్పడిన వెంటనే దేశవ్యాప్త మహిళా ఉద్యమ సమన్వయానికి మన కేంద్రకమిటీ మహిళా సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. అందులో కామ్రేడ్ జయ బిహార్ - ఝార?ండ్ స్పెషల్ ఏరియా తరపున సభ్యురాలిగా ఉన్నారు. 2024 జూలైలో ఆమె క్యాన్సర్ ట్రీట్మెంట్ కోసం ధన్ బాద్ వెళ్లినపుడు పోలీసులు ఆమెను అరెస్టు చేసి జైల్లో పెట్టారు. అయితే ఆమెకు సరైన వైద్య చికిత్స అందకుండా చేసి రాజ్యం ఆమెను హత్యచేసింది. ఆమె 2024 అక్టోబర్ లో అమరురాలైంది.

అమరులైన కేంద్రకమిటీ, రాష్ట్రకమిటీ సభ్యులు 21/2 దశాబ్దాల నుండి 5 దశాబ్దాల పాటు విప్లవోద్యమ నిర్మాణ, పురోగమన కృషిలో పాల్గొన్నారు. అమరులు ఒక్కొక్కరు వైవిధ్యభరితమైన పనులు చేసారు, ఆయా రంగాల్లో ప్రత్యేకీకరణ (స్పెషలైజేషన్) చేసారు. వాళ్ల ఆచరణ నుండి ఎన్నో విషయాలను మనం ఆదర్శాలుగా స్వీకరించాల్సింది ఉంది. అయితే వారందరిలోని ఉమ్మడి ఆదర్శాల గురించి సంక్షిప్తంగా చెప్పుకుందాం. 1. అమరులు దశాబ్దాల తరబడి మార్క్సిజం-లెనినిజం-మావోయిజం (మాలెమా) సిద్ధాంతాన్ని, మన మౌలిక పంథాను దృఢంగా విశ్వసించి, ఆచరించారు. ఆచరణ క్రమంలో తలెత్తిన సమస్యల పరిష్కారానికి తిరిగి సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ, సైనిక కృషి చేసారు. ఆచరణ-అధ్యయనం - అన్వయింపు అనే నిరంతర క్రమం ద్వారా మన పంథాను, పాలసీలను సుసంపన్నం చేసారు. 2. తమ తమ కాలాల్లో పార్టీలో ముందుకు వచ్చిన అతివాద, మితవాద పంథాలను ఓడించారు. 3. 1985 నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తూ వస్తున్న అనేక వ్యూహాత్మక దాడి పథకాలను ధైర్యంగా ప్రతిఘటించారు, ఓడించారు, విఫలం చేసారు. 4. విప్లవోద్యమంలో తలెత్తే ఎగుడు దిగుళ్లలో, మలుపు-మెలికల్లో, పురోగమన-తిరోగమనాల్లో దృఢంగా నిలిచారు. ఎగుడు, మలుపు, పురోగమనాల్లో పొంగిపోలేదు, దిగుడు, మెలిక, తిరోగమనాల్లో కుంగిపోలేదు. విప్లవోద్యమం గడ్డుస్థితిని, తాత్కాలిక వెనకంజను అధిగమించడానికి సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ, సైనిక కృషి చేసారు. 5. పార్టీ, ప్రజాసైన్యం, ఐక్యసంఘటనల బలోపేతానికి అహర్నిశలు కృషి చేసారు. 6. పోరాట ప్రాంతాన్ని యుద్ధ రంగాన్ని వదిలి పారిపోలేదు. ప్రజలను, పార్టీ శ్రేణులను, పీ.ఎల్.జీ.ఏ బలగాలను అంటిపెట్టుకుని దృఢంగా నిలబడ్డారు. 7. సీదా సాదా జీవనశైలిని, కమ్యూనిస్టు ఆదర్శాలను /జీవన విలువలను ఆచరించారు.

గడిచిన సంవత్సర కాలంలో ప్రజాస్వామిక విప్లవ ప్రజా ఉద్యమ నాయకుడు కామ్రేడ్ సాయిబాబా సహ మరికొంతమంది ప్రజాసంఘాల నాయకులు, కొంతమంది విప్లవోద్యమ సానుభూతిపరులు అమరులయ్యారు.

నక్సల్బరీ, శ్రీకాకుళ పోరాటాల అనంతర కాలంలో ఒక సంవత్సరంలో శత్రుదాడిలో 4గురు కేంద్రకమిటీ సభ్యులు, 16 మంది రాష్ట్రకమిటీ సభ్యులు అమరులు కావడం ఇదే మొదటిసారి. ఈ నష్టాలు భారత విప్లవోద్యమాన్ని సాపేక్షికంగా దీర్ఘకాలం పాటు నకారాత్మకంగా ప్రభావితం చేస్తాయి.

కగార్ యుద్ధ ప్రారంభం నుండి, ముఖ్యంగా గత సంవత్సరం దండకారణ్యంలోని ఉత్తర బస్తర్ డివిజన్ లోని ఏప్రిల్ లో కల్పర్ ఘటన జరిగినప్పటి నుండి కేంద్ర, రాష్ట్ర సాయుధ బలగాలు సగటున 15-20 రోజులకు ఒక పెద్ద దాడి చేస్తున్నాయి. ఈ చుట్టివేత దాడుల్లో 10-15-20-25-30-35 మంది చొప్పున పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., స్థానిక నిర్మాణాల కామ్రేడ్స్, ప్రజలు అమరులవుతున్నారు. ఇందులో 16-17 ఏళ్ల వయసున్న నవయువకుల నుండి 96 ఏళ్ల వయసున్న వృద్ధతరం కామ్రేడ్స్ వరకు ఉన్నారు. సాధారణ సభ్యుల నుండి అత్యున్నత స్థాయి నాయకత్వ కామ్రేడ్స్ వరకు ఉన్నారు. ఈ దాడుల్లో మన స్వీయాత్మక శక్తులు నష్టపోవడం నకారాత్మక అంశమే అయినప్పటికీ ఈ దాడులన్నింటిలో మన పార్టీ, పీ.ఎల్.జీ.ఏ. నాయకులు/కమాండర్లు, బలగాలు అసమాన ధైర్యసాహసాలతో శత్రు సాయుధ బలగాలను ప్రతిఘటిస్తున్నాయి. దాదాపు అన్ని ఘటనల్లో మన బలగాల ప్రతిఘటనలో శత్రు వైపు ఇద్దరు నుండి 10-12 మంది వరకు పోలీసులు నిర్మూలించబడి, 3-20 మంది పోలీసులు గాయపడుతున్నారు. అన్ని ఘటనల్లో మన బలగాలు 1-2 రోజులు శత్రు వలయాల్ని ఛేధించడానికి వీరోచిత ప్రతిఘటన చేస్తూ, శత్రు వలయాల్ని గండికొడ్తున్నాయి. వేలాదిమంది 20 కి.మీ.ల పరిధి వరకు అనేక వలయాలతో మోహరింపులు చేసి చుట్టివేత- వెతకడం-చంపడం (కార్డన్-సర్చ్-కిల్) అనే సైనిక ఆపరేషన్లు సాగిస్తున్నప్పటికీ వాటిని ప్రతిఘటిస్తూ అన్ని ఘటనల్లో కొంతమంది బయట పడ్తున్నారు. ఈ కాలమంతా శత్రు చుట్టివేత, దానికి ప్రతిగా (కౌంటర్ గా) మన బలగాలు వాటిని ప్రతిఘటించడం, గండికొట్టడం రూపంలో మన ఆత్మరక్షణా యుద్ధం సాగుతూ ఉంది. ఇందులో మన బలగాల టీము స్పిరిట్ (సమిష్టి భావన), కమాండింగ్, అసమాన ధైర్యసాహసాలతో శత్రువును నేలకూల్చడం, గండికొట్టడంలో నూతన పద్ధతులు/విన్యాసాలు, టెక్నిక్కులు, గంటల తరబడి, రోజుల తరబడి ఆకలి దప్పులను తట్టుకుని శత్రువుతో తలపడడం, దీర్ఘ ప్రయాణాలు చేయడం లాంటి ఎన్నో అనుభవాలు, ఆదర్శాలు ముందుకు వచ్చాయి. ఈ అనుభవాలను, ఆదర్శాలను సంశ్లేషణ చేసుకుని అభివృద్ధి చేసుకొని వాటిని మనపార్టీ, పీ.ఎల్.జీ.ఏ. యూనిట్లు అన్ని తమ సగటు ఆచరణగా మలుచుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ప్రక్రియ ద్వారా మన బలగాల ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవడానికి, మన నష్టాలను తగ్గించుకోవడానికి, శత్రు ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయడానికి శత్రు నష్టాల్ని పెంచడానికి కృషి చేయాలి.

'కగార్' యుద్ధ ప్రతిఘటనలో మన పార్టీ, పీ.ఎల్.జీ.ఏ. బలగాలు తమ అమూల్యమైన ప్రాణాల్ని తృణప్రాయంగా అర్పించి మహోన్నత ఆదర్శాలను నెలకొల్పుతున్నాయి. మన బలగాలు శత్రు చుట్టివేతలో చిక్కుకున్నపుడు ప్రతిఘటనే, ప్రాణత్యాగమే మా మార్గం అంటూ శత్రుసాయుధ బలగాల్ని ప్రతిఘటిస్తున్నాయి కానీ లొంగిపోవడం లేదు. ఈ మహోన్నత ఆదర్శమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను, శత్రు సాయుధ బలగాలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. అందుకే శత్రువు మన బలగాల ప్రతిఘటనలో తమవైపు జరుగుతున్న నష్టాలను ప్రకటించడం లేదు లేదా కొన్నిసార్లు పాక్షికంగా ప్రకటిస్తున్నాడు. అందుకే, ఒక పార్టీ కార్యకర్త /ప్రజా గెరిల్లా వెనక శత్రువు 30 నుండి 100 మంది సాయుధ బలగాల్ని మోహరిస్తున్నాడు. ఇది శత్రు సాయుధ బలగాల బలహీన మోరేల్ కు నిదర్శనం. మన బలగాల ఉన్నత మోరేల్ కు పునాది మాలెమా సిద్ధాంతాన్ని, మన మౌలిక పంథాను దృఢంగా విశ్వసించడంలో ఉంది, ప్రజల కోసం ప్రాణాలర్పించాలనే చైతన్యంలో ఉంది. ఇది మన వ్యూహాత్మక బలం. ఈ బలమే తాత్కాలిక వెనకంజను అధిగమించడానికి పునాదిగా ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యమ ప్రాంతాల్లో లక్షలాది సాయుధ బలగాల్ని మోహరించి, వాటికి ఆధునిక ఆయుధాల్ని, ఆధునిక టెక్నాలజీని అందించినా అవి మన బలగాల సంఖ్యకు సమాన సంఖ్యలో వచ్చి దాడి చేయడానికి సాహసించక పోవడానికి కారణం ఆ బలగాలు కిరాయి బలగాలు కావడమే. ఇది శత్రు బలగాల వ్యూహాత్మక బలహీనత. ఈ బలహీనతే అంతిమంగా శత్రు ఓటమికి దారితీస్తుంది.

విప్లవ ప్రతిఘాతక 'కగార్' యుద్ధాన్ని విఫలం చేద్దాం, పార్టీని, పీ.ఎల్.జీ.ఏ.ను, ఐక్యసంఘటనను, విప్లవోద్యమాన్ని కాపాడుకుందాం.

కగార్ యుద్ధ ప్రారంభం నుండి మనపార్టీ, పీ.ఎల్.జీ.ఏ. బలగాలు, ప్రజానిర్మాణ బలగాలు నష్టపోవడానికి కారణం, మన బలగాలు రహస్య పనివిధానాన్ని, గెరిల్లాయుద్ధ నియమాలను, కేంద్రకమిటీ రూపొందించిన ఎత్తుగడలను సరిగా అమలు చేయకపోవడంలో ఉంది. గెరిల్లాయుద్ధం వెసులుబాటుతో కూడినది. అది 'గాలిలాగా వీచే', 'నీరులా ప్రవహించే' ఎత్తుగడల ప్రకారం సాగుతోంది. గాలిలాగా వీచడం అంటే ఒకచోట స్థిరంగా ఉండకుండా నిరంతరం కదలికలో ఉండడం అని అర్థం, నీరులా ప్రవహించడం అంటే తన మార్గానికి అడ్డుగా నిలిచే కొండలను అధిరోహించకుండా వాటి పక్కల నుండి, వాలు ప్రాంతానికి ప్రవహించే నీరులాగా తన శక్తికి మించిన శత్రువుతో నిర్ణయాత్మక యుద్ధాలకు తలపడకుండా తనశక్తిని కాపాడుకునే ఎత్తుగడలను ఆచరిస్తూ యుద్ధం చేయడమని అర్థం. అందుకే, వెసులుబాటుతో కూడిన గెరిల్లా యుద్ధ ఎత్తుగడల ప్రకారం మన బలగాలు పనిచేయాలి. మన కేంద్రకమిటీ, పొలిట్ బ్యూరోలు 2024 ఫిబ్రవరి, ఆగస్టుల్లో విడుదల చేసిన సర్క్యులర్లలోని ఎత్తుగడల ప్రకారం నేటి స్థితిలో మన బలగాలు చిన్న ప్రాంతాలకు పరిమితం కాకుండా, విశాల ప్రాంతాల్లో పనిచేయాలిబీ వికేంద్రీకృత బలగాలుగా ఉండాలి. చట్టబద్ధ-చట్టవ్యతిరేకబీ బహిరంగ - రహస్య పోరాట, నిర్మాణ రూపాల్ని సమన్వయించి వర్గపోరాటాన్ని నడపాలి. పట్టణ, మైదాన, అటవీ ప్రాంతాల్లో నాలుగు వర్గాల ప్రజలను విప్లవోద్యమంలో సమీకరించాలి. ఇలాంటి మరిన్ని రాజకీయ, సైనిక ఎత్తుగడల్ని మన కేంద్రకమిటీ రూపొందించింది. ఆ ఎత్తుగడల్ని మనం సరిగా ఆచరించని ఫలితంగా తీవ్రంగా నష్టాల పాలవుతున్నాం. ఈ నష్టాలను సమీక్షించుకుని, కేంద్రకమిటీ రూపొందించిన సరైన రాజకీయ, సైనిక ఎత్తుగడలతో వర్గపోరాటాన్ని, గెరిల్లాయుద్ధాన్ని కొనసాగిద్దాం. తద్వారా నష్టాలను తగ్గించుకుందాం.

కేంద్రకమిటీ/పీబీ రూపొందించిన ఎత్తుగడలను ఆచరించి పార్టీని, పీ.ఎల్.జీ.ఏ.ను, ఐక్యసంఘటనను, విప్లవోద్యమాన్ని కాపాడుకోవడం ద్వారా మార్చి 31, 2026కు ముందే విప్లవోద్యమాన్ని నిర్మూలించాలనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుష్ట పథకాన్ని విఫలం చేద్దాం.

ఈ సంవత్సర కాలంలో కగార్ యుద్ధ తీవ్రతతో మనపార్టీ, పీ.ఎల్.జీ.ఏ. బలగాలు, ప్రజా నిర్మాణాలు నష్టపోవడం కొనసాగుతున్నప్పటికీ దేశవ్యాప్తంగా ఉద్యమ ప్రాంతాలంతటా తరతమ తేడాలతో వర్గపోరాటం, గెరిల్లాయూనిట్లు ఉన్నచోట గెరిల్లాయుద్ధం కొనసాగుతోంది. గెరిల్లాయూనిట్లు ఉన్నచోట అవి కొన్ని చోట్ల పరిమితంగా మరికొన్ని చోట్ల సాపేక్షికంగా భారీ ఎత్తున బూబీట్రాపుల్ని/ఐఈడీల్ని అమర్చి మైన్ ఫీల్డ్ ల్ని ఏర్పాటు చేసి శత్రు సాయుధ బలగాల్ని నష్టపరుస్తున్నాయి. కొన్నిచోట్ల చిన్న, వికేంద్రీకృత చర్యల ద్వారా శత్రు సాయుధ బలగాలపై ఆంబుష్ లు చేస్తున్నాయి. బూబీట్రాప్ లు/ ఐఈడీల యుద్ధతంత్రంతో పాటు శత్రు వలయాల్ని గండి కొట్టడం ద్వారా ఈ సంవత్సర కాలంలో పీ.ఎల్.జీ.ఏ. బలగాలు దాదాపు 75 మంది శత్రు సాయుధ బలగాలను నిర్మూలించి, 130 మందిని గాయపరిచాయి, కొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి.

2024 ఆగస్టు పీబీ సర్క్యులర్ అందినచోట దాని అధ్యయనం, చర్చలు, క్లాసులు కొనసాగుతున్నాయి. పీబీ సర్క్యులర్ లోని ఎత్తుగడలను తమ తమ ఏరియా, జిల్లా, రాష్ట్రాల ఉద్యమ పరిస్థితులకు అన్వయించుకుని పనిచేయడం ప్రారంభించారు.

ఉద్యమ బలాబలాల ఆధారంగా ప్రజల దైనందిన, మౌలిక సమస్యలపై ప్రచారం, ఆందోళన, నిర్దిష్ట చర్యకు (యాక్షన్) పూనుకోవడం లాంటి రూపాల్లో చట్టబద్ధ-చట్టవ్యతిరేకబీ బహిరంగ-రహస్య పోరాట, నిర్మాణ రూపాలను ఉపయోగించి వర్గపోరాటం కొనసాగుతోంది.

# అమరవీరుల సంస్మరణ వారాన్ని పోరాటోత్తేజంతో పాటించండి

కగార్ యుద్ధాన్ని ఆపివేయాలని, కర్రెగుట్ట ఆపరేషన్ ను ఆపాలని మావోయిస్టులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలు జరపాలని, దేశంలో 9-10 రాష్ట్రాల్లో పౌరసమాజం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తూ ప్రచార, ఆందోళన కార్యక్రమాల్ని నడపడం, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అది ఉద్యమ రూపం తీసుకోవడం ఈ మధ్యకాలపు సకారాత్మక పరిణామం.

పైన పేర్కొన్న రాజకీయ, నిర్మాణ, సైనిక కృషి విప్లవోద్యమాన్ని కాపాడుకోవడానికి, కగార్ యుద్ధాన్ని విఫలం చేయడానికి ఎంతగానో తోడ్పడుతుంది. నిజానికి ఈ భూమ్మీద, ఈ దేశంలో వర్గాలున్నంతకాలం బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు బీజేపీ కేంద్ర ప్రభుత్వమైన, కగార్ యుద్ధమైన, మరే దోపిడీ ప్రభుత్వమైన, మరో పేరుతో విప్లవ ప్రతిఘాతక యుద్ధాన్ని సాగించినా అవి విప్లవ సిద్ధాంతాన్ని, విప్లవోద్యమాన్ని నిర్మూలించలేవు. ఇది తిరుగులేని చారిత్రక సత్యం.
ఎందుకంటే వర్గాలున్నంత కాలం దోపిడీ వర్గాలు, ప్రజలపై అంతులేని దోపిడీ, పీడనలను కొనసాగిస్తాయి. ఆ దోపిడీకి గురయ్యే పీడిత వర్గాలు, పీడిత సాంఘిక సముదాయాలు, పీడిత జాతులు దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా నిరాయుధంగాను, సాయుధంగాను, శాంతియుతంగాను, హింసాయుతంగాను, చట్టబద్ధంగాను, చట్టవ్యతిరేకంగాను, బహిరంగగాను, రహస్యంగాను పోరాడుతూనే వుంటాయి. ఈ పోరాటాల నుండే విప్లవ పార్టీలు పుడతాయి, బలపడతాయి. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మార్చి 31, 2026 వరకు భారత విప్లవోద్యమాన్ని నిర్మూలించలేవని చెపుతాం.

మావోయిస్టు ప్రజాయుద్ధ సిద్ధాంతం, దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథా ప్రకారం పీడిత ప్రజల తరపున పోరాడే విప్లవ పార్టీ, ప్రజాసైన్యం వర్గపోరాటాల నుండే పుడుతుంది, వర్గపోరాటాల తీవ్రతే ప్రజాయుద్ధానికి దారితీస్తుంది. ఈ క్రమంలో చిన్న శక్తిగా వుండే విప్లవ పార్టీ, ప్రజాసైన్యాలు పెద్దశక్తిగా ఎదుగుతాయి, బలహీనమైనవి బలమైన శక్తిగా మారుతాయి. ఓటమి పాలైన తిరిగి గెలుస్తాయి. ఒంటరి ప్రాంతాల పోరాటం - ప్రజాయుద్ధం విశాల ప్రాంతాలకు విస్తరిస్తుంది. చిన్న ప్రాంతాల నుండి పెద్ద ప్రాంతాలకు వ్యాపిస్తుంది. కుదించుకుపోయినా తిరిగి విస్తరిస్తుంది. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలను చుట్టుముడుతుంది. గెలుపు-ఓటమి-గెలుపు-ఓటమి అంతిమంగా గెలుపు క్రమం గుండా విప్లవం విజయవంతమవుతుంది. నేటి తాత్కాలిక వెనకంజ స్థితిలో మావోయిస్టు ప్రజాయుద్ధ సిద్ధాంతాన్ని, దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాను అర్థం చేసుకోవడమంటే వాటిలోని గతితర్కాన్ని అర్థం చేసుకోవడమే. అంటే తాత్కాలిక వెనకంజను, నష్టాలను చూసి అవిశ్వాసానికి గురికావద్దు. వాటిలోని గతితర్కాన్ని అర్థం చేసుకోవడం అంటే మావోయిస్టు ప్రజాయుద్ధ ఎత్తుగడలను సరిగా ఆచరిస్తే తాత్కాలిక వెనకంజ స్థితి నుండి విప్లవోద్యమం పురోగమిస్తుందని, నష్టాలు తగ్గి, తిరిగి స్వీయాత్మక శక్తులు పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటనలు బలపడతాయని విశ్వసించడం, అందుకోసం సరైన రాజకీయ, మిలిటరీ ఎత్తుగడలతో వర్గపోరాటాన్ని, ప్రజాయుద్ధాన్ని నడపడం. ఈ విషయాన్ని మనపార్టీ, పీ.ఎల్.జీ.ఏ. బలగాల్లో, ప్రజానిర్మాణాల్లో, విప్లవ శిబిరంలో ప్రచారం చేసి మన బలగాలకు, విప్లవ శిబిరానికి విశ్వాసం కల్పించి సరెండర్లను, ద్రోహాలను నివారించాలి.

విప్లవోద్యమాన్ని కాపాడుకోవడానికి, కగార్ యుద్ధాన్ని విఫలం చేయడానికి అంతర్జాతీయంగా, దేశీయంగా విప్లవానికి అనుకూలంగా పెంపొందుతున్న వస్తుగత పరిస్థితిని సద్వినియోగం చేసుకుందాం. అందుకోసం అంతర్జాతీయ, దేశీయ పరిస్థితి గురించి సంక్షిప్తంగా చెప్పుకుందాం.

2008 నాటి ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని ప్రపంచం ఇప్పటికీ అధిగమించలేదు. దాని పరిష్కారానికి పెట్టుబడి- సామ్రాజ్యవాద దేశాలు, వెనకబడిన దేశాలు అనుసరించిన ఆర్థిక, రాజకీయ, సైనిక, సాంకేతిక విధానాలన్నీ ఘోరంగా విఫలమయ్యాయి. అందుకే అవి ఫాసిజాన్ని, యుద్ధాలను ఆశ్రయిస్తున్నాయి. ప్రస్తుతం అమెరికా 38 ట్రిలియన్ డాలర్ల అప్పులతో ప్రపంచంలోనే అతిపెద్ద రుణగ్రస్థ దేశంగా మారిపోయింది. దాని ఆర్థిక వృద్ధి మందగించింది. ఈ స్థితిలో రెండవసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్ అమెరికాను ఆర్థిక సంక్షోభం నుండి బయటపడేయడానికి, కోల్పోయిన తన అగ్రరాజ్య హోదాను తిరిగి నిలబెట్టుకోవడానికి అనుసరిస్తున్న విధానాలన్ని వికటిస్తున్నాయి. ఆయన ప్రపంచ దేశాలపై విధిస్తున్న సుంకాలతో (టారిఫ్ లతో) ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరింత సంక్షోభం పాలుకానుంది. అమెరికా-చైనాలు రెండూ తాత్కాలికంగా పరస్పరం సుంకాల తగ్గింపు ఒప్పందం చేసుకున్నప్పటికీ అది తాత్కాలికమే. తిరిగి వాటిమధ్య సుంకాల యుద్ధం చెలరేగే అవకాశాలున్నాయి. ట్రంప్ వలసవాద ఆధిపత్య ధోరణిని ప్రదర్శిస్తూ కెనడా, గ్రీన్ ల్యాండ్, పనామా, గాజాలను ఆక్రమించుకుంటామని బహిరంగ ప్రకటనలు చేసాడు. ఈ వలసవాద ఆధిపత్య ధోరణిని వెన్నంటి ఇజ్రాయిల్ ద్వారా గాజానే కాకుండా మొత్తం పాలస్తీనాపై దురాక్రమణ యుద్ధాన్ని తీవ్రంగా కొనసాగింప చేస్తున్నాడు. ఇజ్రాయిల్ ను ముందుంచి ఇరాన్ పై యుద్ధాన్ని కొనసాగిస్తున్నాడు. తాజాగా జూన్ 22 నాడు స్వయంగా అమెరికాయే ఇరాన్ లోని మూడు చోట్ల అణు కేంద్రాలపై బాంబులను కురిపించి పశ్చిమాసాయాలో యుద్ధాన్ని తీవ్రతరం చేసింది. ఇజ్రాయిల్ తో కలిసి ఇరాన్, పాలస్తీనాలపై అమెరికా చేస్తున్న దురాక్రమణ యుద్ధం పశ్చిమాసియా ప్రాంతీయ యుద్ధంగా మారనుంది.

సామ్రాజ్యవాదమంటేనే యుద్ధమని లెనిన్ చేసిన నిర్ధారణ ప్రకారం సామ్రాజ్యవాదం ఉనికిలోకి వచ్చినప్పటి నుండి రెండు ప్రపంచయుద్ధాలు, అనేక ప్రాంతీయ యుద్ధాలు, వందలాది స్థానిక యుద్ధాలు జరిగాయి. గత 3 సంవత్సరాలుగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతోంది, గత సంవత్సరంన్నర కాలంగా ఇజ్రాయిల్-పాలస్తీనా యుద్ధం కొనసాగుతోంది. అమెరికా-చైనాల మధ్య తైవాన్ సమస్యపై ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి.

అమెరికా సామ్రాజ్యవాదం, ఇతర సామ్రాజ్యవాద దేశాలు తామే ఏర్పాటు చేసిన ఐక్యరాజ్యసమితి, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ)ల నియమాలకు తామే (అమెరికా సామ్రాజ్యవాదులు, ఇతర సామ్రాజ్యవాద దేశాలు) ఉల్లంఘిస్తున్నాయి. ఆర్థిక సంక్షోభం నుండి గట్టెక్కడానికి పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాద దేశాలు, వెనకబడిన దేశాల్లోని ప్రాంతీయ విస్తరణవాద దేశాలు అన్ని ప్రతి సంవత్సరం రక్షణ బడ్జెట్లను పెంచుతున్నాయి. ప్రాకృతిక వనరుల కోసం, శ్రమశక్తిని చౌకగా కొల్లగొట్టడం కోసం, మార్కెట్ల కోసం సామ్రాజ్యవాద దేశాల మధ్య పోటీ రోజురోజుకు తీవ్రతరమవుతోంది. ప్రస్తుతం ఒకవైపు అమెరికా, మరోవైపు చైనా, రష్యాల మధ్య ఈ పోటీ తీవ్రంగా కొనసాగుతోంది. అమెరికా తన ఆర్థిక సంక్షోభం రీత్యా నాటోకు గతం లాగా నిధులు కేటాయించలేనని, తమ రక్షణ తామే చూసుకోవాలని పశ్చిమ యూరప్ దేశాలకు తెగేసి చెప్పడంతో ఆ దేశాలు తమ రక్షణ బడ్జెట్లను పెంచుతున్నాయి. ఈ స్థితిలో ప్రపంచంలో గత దశాబ్ద కాలంగా కొనసాగుతున్న బహుధృవ ప్రపంచ వ్యవస్థ రోజురోజుకు మరింత అస్థిరతవైపు, అల్లకల్లోలం వైపు, గందరగోళం వైపు నెట్టబడుతోంది. ఇవన్నీ ప్రపంచ ఆర్థిక, రాజకీయ, సామాజిక పరిస్థితులను, అందులో భాగంగా మనదేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. వీటిని వెన్నంటి మనదేశంలో ప్రముఖ వైరుధ్యాలు తీవ్రతరమవుతున్నాయి.

బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు ఆర్ఎస్ఎస్-బీజేపీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన (వికసిత్) దేశంగా అభివృద్ధి చేస్తామనే ప్రచార హోరును తీవ్రంగా కొనసాగిస్తున్నాయి. ఈ సంవత్సరం భారతదేశం జపాన్ దేశాన్ని అధిగమించి 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందిందని ప్రచారం చేస్తున్నాయి. నిజానికి జపాన్ ను అధిగమించాలంటే మరికొన్ని నెలల సమయం పట్టనుంది. దేశ జనాభాలో 1 శాతం కోటీశ్వరుల వద్ద దేశ సంపదలో 40% సంపద కేంద్రీకృతమైంది. ఈ స్థితిలో ప్రస్తుతం 3.9 ట్రిలియన్ డాలర్ల (ఒక ట్రిలియన్ అంటే ఒక లక్ష కోట్లు) దేశ స్థూల దేశీయోత్పత్తిలో 1% సంపన్నుల వాటా 1.56 ట్రిలియన్ డాలర్లు అవుతుంది. మిగతా 99% దేశ ప్రజల చేతుల్లో 2.34 ట్రిలియన్ డాలర్ల సంపద వుంటుంది. దాన్ని 140 కోట్ల జనాభాతో భాగిస్తే తలసరి ఆదాయం 1670 డాలర్లు మాత్రమే అవుతుంది. ఒక డాలరు మారకపు విలువ ప్రస్తుతం 85 రూపాయలు అనుకుంటే దీనిప్రకారం తలసరి ఆదాయం 1,41,950 రూపాయలు మాత్రమే అవుతుంది. ఇది అభివృద్ధి చెందిన దేశాల తలసరి ఆదాయంతో పోలిస్తే చాలా చాలా తక్కువ. మరోవైపు దేశంలో 80 కోట్లమంది ప్రభుత్వ రేషన్ బియ్యంపై ఆధారపడి బతుకులీడ్చే దుస్థితి నెలకొంది. ఈ స్థితిలో దేశం నాలుగవ ఆర్థిక వ్యవస్థగా మారిన, రానున్న రోజుల్లో మూడవ ఆర్థిక వ్యవస్థగా మారినా, పెరిగిన సంపదను లెక్కించుకుని అభివృద్ధి చెందిన దేశమని దేశ పాలకవర్గాలు ప్రకటించినా పేదల బతుకుల్లో మార్పేమీ ఉండదు. మరోవైపు పెరుగుతున్న ధరలతో, కోల్పోతున్న ఉద్యోగాలతో, ఉద్యోగాలు లేక/నిరుద్యోగులతో మధ్యతరగతి ప్రజల బతుకులు చితికి పోతున్నాయి. అమెరికా నుండి అక్రమ వలసదార్ల పేరుతో భారతీయులను తరిమేయడంతో, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కారణంగా ఉద్యోగవకాశాలు తగ్గిపోవడంతో మధ్యతరగతి సహ దేశ ప్రజల్లో సామాజిక అశాంతి పెరగనుంది. ఈ సామాజిక అశాంతిని పక్కతోవ పట్టించేందుకు బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు ఆర్ఎస్ఎస్-బీజేపీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల్లో మతపరమైన విభజనను సృష్టించి మతమైనారిటీల మీద ప్రత్యేకించి ముస్లింల మీద అన్నిరంగాల్లో దాడులు చేస్తోంది. అందులో భాగంగా ముస్లిం మత సంస్థల వద్దనున్న భూములను లాక్కొని కార్పొరేట్లకు కట్టబెట్టడానికి కేంద్రప్రభుత్వం వక్స్ సవరణ చట్టాన్ని తీసుకొచ్చింది. బీజేపీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టణాల్లో పేదల, ముస్లింల ఇళ్లను, ఆస్తులను బుల్డోజర్లతో కూల్చివేస్తున్నాయని ఆరోపించింది. వీటన్నింటికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడకుండా బీజేపీ కేంద్రప్రభుత్వం కుట్రపూరితంగా పహల్గామ్ ఘటనను సృష్టించి, ఆ పేరుతో పాకిస్తాన్ పై దాడిచేసి ప్రజల్లో పాకిస్తాన్ వ్యతిరేక జాతీయోన్మాదాన్ని రెచ్చగొట్టిందని కేంద్ర కమిటీ పేర్కొంది. ఈ స్థితిలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టుల కుట్రలను, కుతంత్రాలను బహిర్గతం చేస్తూ ప్రజలను తమ దైనందిన, మౌలిక సమస్యలపై పోరాడేలా సన్నద్ధం చేయాలని,దేశంలో ఆర్థిక, సామాజిక అంతరాలు ఎన్నడూ లేనంతగా పెరుగుతున్న స్థితిలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టుల శక్తుల కుట్రలు, కుతంత్రాలు, ఫాసిస్టు అణచివేత చర్యలు ఎంతోకాలం ప్రజలను అణచివేయలేవని,ఈ అణచివేతకు గురవుతున్న పీడిత వర్గాలు, పీడిత సాంఘిక సముదాయాలు, పీడిత జాతులు వీటిని ప్రతిఘటించి తీరుతాయని, ఆ ప్రతిఘటనను సంఘటిత శక్తిగా మలచడం కోసం కృషి చేద్దామని మావొయిస్ట్ పార్టీ పేర్కొంది.అమరుల ఆదర్శాలను ఎత్తిపట్టడం నేడు మన అందరి కర్తవ్యం. ప్రజా ప్రయోజనాల కోసం ప్రాణాన్ని త్యాగం చేసే సంసిద్ధతను కలిగి ఉండాలని, శత్రువు ప్రకటిస్తున్న లొంగుబాటు-పునరావాస పథకాలను తిరస్కరించాలని, శత్రువు చేస్తున్న మోసకారి మానసిక యుద్ధ ప్రభావానికి లోనుకాకూడదని, అమరుల ఆదర్శాలను దేశవ్యాప్తంగా పట్టణాల్లో, మైదానాల్లో, అటవీ ప్రాంతాల్లో ప్రజలందరిలో, విప్లవ శిబిరంలో విస్తృత ప్రచారం చేసి నూతన తరాన్ని, నవతరాన్ని విప్లవోద్యమంలో సమీకరించాలి. మనిషిని మనిషి దోచుకోవడానికి అవకాశాలు లేని సోషలిస్టు-కమ్యూనిస్టు సమాజ స్థాపన అమరుల ఆశయం. ఆ మహోన్నత ఆశయ సాధన కోసం భారతదేశంలో దోపిడీ వ్యవస్థను నిర్మూలించడం కోసం వర్గపోరాటంలో - ప్రజాయుద్ధంలో భాగస్వాములు కావాల్సిందిగా కార్మికులకు, రైతులకు, మధ్యతరగతికి, జాతీయ పెట్టుబడిదార్లకు, మహిళలకు, దళితులకు, ఆదివాసులకు, మతమైనారిటీలకు, పీడిత జాతులకు పిలుపునిచ్చింది.

**అమరుల సంస్మరణవారం కార్యక్రమం**
**జులై 28 నుండి ఆగస్టు 3 వరకు**

దేశవ్యాప్తంగా మన పార్టీ యూనిట్లు, సానుభూతిపరులు వున్న గ్రామాల్లో, పట్టణాల్లో, నగరాల్లో, స్కూలు-కాలేజ్, యూనివర్సిటీల్లో, పారిశ్రామిక, సేవా రంగాల్లోని పని స్థలాలన్నింటిలో పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని విప్లవోద్యమంలో అమరుల త్యాగాలను రహస్యంగా లేదా బహిరంగంగా స్మరించుకుంటూ, వారి అమర త్యాగాన్ని ఎత్తిపడుతూ నివాళులర్పించాల్సిందిగా పార్టీ శ్రేణులకు, పీడిత ప్రజానీకానికి పిలుపునిచ్చింది.

ఈ సంవత్సరం అమరుల సంస్మరణ వారం కోసం కేంద్రకమిటీ విడుదల చేసిన ఈ సందేశాన్ని పార్టీ యూనిట్లు అన్ని చోట్ల ప్రజలకు అందించాలని, అమరుల సంస్మరణ సభలకు వీలునుబట్టి కుటుంబ సభ్యులను ఆహ్వానించాలి, వేదికపై కూర్చోబెట్టాలి, సభాముఖంగా వారిని ప్రజలకు పరిచయం చేయాలని,వారితో మాట్లాడించాలని పేర్కొంది.

అమరుల కుటుంబ సభ్యులకు సంతాప సందేశాన్ని, వారి జీవితచరిత్రలను, ఫోటోలను, వారి జ్ఞాపక చిహ్నాలను అందించాలి. వారి బాధలలో, దుఃఖంలో పాలుపంచుకుంటూ వివిధ రూపాలలో వారికి అవసరమైన మద్దతునందించాలని,అమరుల స్ఫూర్తితో వారిని విప్లవోద్యమం పక్షాన గట్టిగా నిలబెట్టుకోవాలని పిలుపు నీచ్చింది.

స్పెషల్ ఏరియా/స్పెషల్ జోన్ / రాష్ట్రాల వారిగా, జోన్/ డివిజన్ / జిల్లాల వారిగా, ఏరియాల వారిగా అమరుల జీవితచరిత్రలను ప్రచురించాలని,అమరుల త్యాగాలను ఆదర్శాలను, వారి మంచి అలవాట్లను ఎత్తిపడుతూ కరపత్రాలు, పోస్టర్లు, బ్రోచర్లు, బ్యానర్లు విడుదల చేయడంతో పాటు వారిపై కవితలు, కథలు, నాటకాలు రచించి, ప్రచురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. దీని కోసం ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాను అవసరమైన జాగ్రత్తలతో ఉపయోగించుకోవాలని, అమరుల స్థూపాలను వీలైన అన్ని చోట్ల నిర్మించి ఆవిష్కరించాలని పేర్కొంది.విప్లవ సాంస్కృతిక సంఘాల ద్వారా అమరుల జీవితచరిత్రలపై, త్యాగాలపై పాటలు, (గ్రూప్ సాంగ్స్), (గ్రూప్ డాన్స్, నాటికలు మొదలైన వివిధ కళారూపాలను తయారు చేసి ప్రత్యక్షంగా ప్రదర్శనలు ఇవ్వాలని,అలాగే డిజిటల్ మీడియా ద్వారా కూడా ప్రచారం చేయాలని మావొయిస్ట్ పార్టీ పేర్కొంది. ఆయా ప్రాంతాల ప్రత్యేకతను దృష్టిలో పెట్టుకుని వివిధ పద్ధతుల్లో, రూపాల్లో పై కార్యక్రమాలను అమలు చేయాలి. గెరిల్లా ప్రాంతాల్లో గతంలో లాగా కాకుండా, ప్రత్యేక తరహాలో, మన బలగాల కదలికలు, కార్యకలాపాలు రహస్య పద్ధతుల్లో త్వరత్వరగా స్థలమార్పిడి చేస్తూ మారుతున్న పరిస్థితులను బట్టి కొనసాగించాలి. జీవించే హక్కును కాలరాచివేస్త, ప్రజల్ని అత్యంత క్రూరంగా, అమానుషంగా చంపడానికి వ్యతిరేకంగా, మహిళల్ని అత్యాచారం చేసి చంపడానికి వ్యతిరేకంగా, శత్రువుపై వర్గ కసిని పెంచేలా, ప్రియమైన అమరుల అత్యున్నత త్యాగాల స్ఫూర్తితో శత్రు విప్లవ ప్రతిఘాతక 'కగార్' యుద్ధాన్ని విఫలం  చేయడానికి తోడ్పడేలా, ప్రజలను రాజకీయంగా చైతన్యవంతం చేస్తూ ప్రచారం-ఆందోళనలను చేపట్టే రాజకీయ క్యాంపెయిన్ లాగా అమరుల సంస్మరణ వారాన్ని నిర్వహించాలని మావొయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ పేర్కొంది.